ఆధునిక వ్యవసాయమునకు
పెట్టుబడి
పారి బ్రాండ్
వాగళ్లకెవాడండి
వివరములకు బాలాజి ఐరన్ స్టోర్సు
శివాలయంవీధి-విజయవాడ-1

VISALAANDHRA Phone No 75301 ★★★★ Regd. No. H/7347

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 310 | విజయవాడ 7—3—1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

PHONE 61783
చార్మినార్ బ్రాండ్
ఎనామిల్ పెయింట్స్ • ఎనమ్లైజ్డ్ పెయింట్స్
ఫుడ్ ప్రైమర్స్ • రెడిమిక్స్డ్ పెయింట్స్
క్వాలిటీ వార్నిషులు
మూలా సిండికేట్ ప్రైవేట్
GANESH
డీలర్సు: లక్ష్మీ వెంకటేశ్వర ఐరన్ & హార్డ్‌వేర్ స్టోర్స్, వినుకొండ.

దేశ మౌలికసమస్యల పరిష్కారానికి కాంగ్రెస్, జనతాపార్టీలు ప్రత్యామ్నాయాలు కావు

ఒంగోలు బహిరంగసభలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు స్పష్టీకరణ

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

ఒంగోలు, మార్చి 6

ఏ కీలక సమస్య వచ్చినా దానికి సరిగా దీటే కాంగ్రెస్‌గాని అభివృద్ధి నిరోధక భావాలతో నిండిన కూటమి జనతాపార్టీగాని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయం కాజాలవని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తుండ రాజేశ్వరరావు స్పష్టీకరించారు.

నిన్నరాత్రి ఇక్కడ వేలాది మంది హాజరైన పెద్ద బహిరంగ సభ ప్రసంగిస్తూ కమ్యూనిస్టు అభ్యర్థులను ప్రజాతంత్ర భావాలుగల వారిని సాధ్యమైనంత హెచ్చుసంఖ్యలో పార్లమెంటుకు ఎన్నుకోవటము ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుందని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ గుజ్జా యల్లమందారెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ జరిగిన ఈ బహిరంగసభకు శ్రీ పెడవలి శ్రీరాములు అధ్యక్షత వహించారు.

దాదాపు 90 నిమిషాలపాటు ఉత్తేజకరంగా సాగిన శ్రీ రాజేశ్వరరావు ప్రసంగంలో దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నికలలో పోటీ చేస్తున్న పార్టీల స్వభావాలు విశదీకరించి చెప్పారు.

దేశ సమైక్యత, ప్రజాతంత్ర విలువలు, ప్రజల హక్కుల పరిరక్షణకోసం కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన వీరోచిత పాత్రను చేసిన త్యాగాలను ఆయన వివరించారు.

అత్యవసర పరిస్థితి కాలంలో కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన పదవీసేవలు, ఎత్తివేతకు కార్యక్రమాన్నిటిని బహిర్గతం చేసి దేశ మంతటా అన్ని రాష్ట్రాలలోనూ నిర్మొహమాటంగా ఎదుర్కొని నిలిచిన పార్టీ కమ్యూనిస్టుపార్టీ ఒక్కటేనని ఆయన హర్షధ్వానాలమధ్య ఉద్ఘాటించారు.

అత్యవసర పరిస్థితి విధించటం లోకశ్రేయస్సుకు హితంగా మాట్లాడుతున్నవారంతా ఆనాడు కిక్కురు మనకుండా కూర్చున్న వాస్తవాన్ని శ్రీ రాజేశ్వరరావు గుర్తు చేశారు

అత్యవసర పరిస్థితి పెట్టడం తరుకు సరైనదే. ప్రస్తుతం జనతా పార్టీలో చేరినవారు అప్పుడు అరాజకం సృష్టించడానికి కుట్రలు ఎన్నిసందులు వాటిని భగ్నం చేయడానికి అది అవసరమైంది మేం బలవిధాలా అయితే అత్యవసర పరిస్థితి అక్రమాలు దుర్వినియోగం అయి తప్పు దారితప్పటంటే మొట్టమొదట బహిరంగంగా వ్యతిరేకించింది కమ్యూనిస్టుపార్టీయే అని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

"మమ్మల్ని అరెస్టు చేశారు జైళ్ళలోకి వెళ్ళగానే అర్థం అనుకుంటే మాకన్న ఎక్కువగా జైలుజీవితం ఎవరికి లేదు. అయితే మేం నంచినమాట కోసం జైళ్ళకెళ్లం వెనుకకి జైళ్ళకెళ్లడంలో ప్రతిష్ట ఏమీలేదు" అని ఆయన చెప్పారు.

సామ్రాజ్యవాదులతోడ్పాటుతో అభివృద్ధి నిరోధక శక్తుల 'సేనలు' విచ్చిన్నకర ఉద్యమాలు, ఛాదస్తవాదాన్ని పూనుకోగా ఎదిరించి నిలబడ్డ కమ్యూనిస్టుపార్టీ ఉజ్వల పోరాటాల్ని, త్యాగాల్ని ఆయన గుర్తు చేశారు.

అలాంటి సందర్భాలలో కాంగ్రెసు సగానికి సగం నిట్టనిలువుగా చీలిందన్నారు

ఆంధ్రప్రదేశ్ విభజనకు ఆందోళన సమయంలో ముఖ్యమంత్రి ఒక పక్క అయితే, ఉప ముఖ్యమంత్రి మరోపక్క, మంత్రివర్గం, కాంగ్రెసు శాసనసభ్యులు ఆటుసగం, యిటుసగం చీలిన వంగతి శ్రీ రాజేశ్వరరావు గుర్తు చేశారు.

నెలల తరిబడి కమ్యూనిస్టుపార్టీ ఒంటరిగా పోరిన తరువాతే కాంగ్రెస్ వర్గాలు ధైర్యం పుంజుకున్నాయి బీహార్‌లోనూ అదే జరిగింది. "కాంగ్రెస్‌ని లేపాలంటే అడుగు పడుతుంది. అలాగా పనికాస్తా జరిగిపోతుంది" అని హర్షధ్వానాల మధ్య శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం వచ్చి సఫలం అయిన్న ఎదుర్కొనగలవారే పుట్టలేదన్నారు. పేద్దవాడు పార్టీ కమ్యూనిస్టుపార్టీ ముందుకొచ్చి నిల్చింది అవసరమైనపుడు తుపాకులు కూడా పట్టుకొని నిల్చింది అని ఆయన చెప్పారు.

"జయప్రకాశ్ ఉద్యమం సమయంలో గ్రామాల్లో దూస్వాములైన కాంగ్రెస్ వారంతా అటుజేరారు. మళ్ళీ అత్యవసర పరిస్థితివస్తే అంతా కాంగ్రెస్ అటు పోయారు. అత్యవసరవర్తితివదలేసరికిమళ్ళీ ఇప్పుడు మూడువంతులమంది కాంగ్రెస్ నుండి బయటపడుతున్నారు ఇదేంకాంగ్రెసు

(మిగతా 3 వ పేజీలో)

"గాలి" బండారం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

ఒంగోలు మార్చి 6

"జనతాగాలి జనతాగాలి అంటూ వెళ్ళుతున్నది కేవలం బస్సుల్లోనూ, రైళ్ళలోనూ, హోటళ్ళలోనూ బాహాటంగా మాట్లాడే 20 శాతం మందికి సంబంధించి మాత్రమే మిగతా 80 శాతం మంది గ్రామాలు నిశ్శబ్దంగా అవి ఎంటూ ఆలోచించుకుంటున్నారు. ఆ 80 శాతంమంది ఏమి చేస్తారు అన్నదానిపై ఎన్నికల ఫలితాలు ఆధారపడివుంటాయి" అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుజ్జా యల్లమందారెడ్డి ఉద్ఘాటించారు ఒంగోలులో నిన్నరాత్రి బహిరంగసభలో ఆయన పై విధంగా చెప్పారు

కాంగ్రెస్ పట్ల వ్యతిరేక విధానాలవల్ల పేర్పడిన అసంతృప్తే ఈ విధంగా బహిర్గత మౌతున్నదని ఆయన అన్నారు

గుత్త పత్రికలు ప్రచారంగా జనతా పార్టీనే, కాంగ్రెస్‌కి ప్రత్యామ్నాయంగా చూపుతున్నాయి

అయితే నిజానికి ఇదంతా 20 శాతం మంది చెప్పేదే.

కాంగ్రెస్‌మీద అపరిమితమైన పనం మీంచి మందలు దూకడం ఏనాటికీ పరిష్కారంకాబోదని శ్రీ యల్లమందా రెడ్డి ఎత్తిచూపారు

ఒంగోలు ప్రకాశం జిల్లా ముఖ్యపట్టణంగా ఏర్పరచటంలోని ఇంకా అనేక కార్యక్రమాలలో కమ్యూనిస్టుపార్టీ కృషిని ఆయన వివరించారు.

అంతకుముందు అధ్యక్షత వహించిన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు ప్రసంగిస్తూ "గాలి" అన్న పదాన్ని గ్రామాలలో "దెయ్యాలు దూశాలా"కు వాడితారన్నారు.

రాక్షసులు కామరూపులు కావాల్సిన రూపం దరిస్తారు రామాయణంలో మారీచుడు రూపంలోకి వస్తే మోజు పడ్డ సీతాలక్ష్మణుల కష్టాలు గుర్తుతెచ్చుకోవాల్సిందిగా ప్రజలకు శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి చేయగా బహిరంగ సభంతా నవ్వులమయమై పోయింది.

సాగర్ విద్యుత్ ప్రాజెక్టుకు ప్రణాళికా సంఘం అనుమతి

న్యూఢిల్లీ మార్చి 6

నాగార్జునసాగర్ కుడికాల్వపైన్ద రెండు విద్యుత్ ఉత్పాదన యూనిట్లతో విద్యుత్ కేంద్ర నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని ప్రణాళికా సంఘం ఆమోదించింది

కేంద్ర రాష్ట్ర ప్రణాళికలో చేర్చుతారు

ఈ పథకం కింద సాగర్ కుడికాలువ పై రెండు పెన్‌స్టాక్‌లతో 30 మెగావాట్ల కెపాసిటీల రెండు విద్యుదుత్పాదక కేంద్రాలతో పవర్‌హౌస్‌కు విద్యుదుత్పాదనకు వినియోగించి విడిచిపెట్టిన నీటిని వ్యవసాయ అవసరాలకై ఇరిగేషన్ కాలువకు తిరిగి తెచ్చే నిమిత్తం 120 మీటర్ల పొడవున ఒక చిన్న కాలువను నిర్మిస్తారని వేడిక్కడ విడుదలయిన ఒక ప్రకటనలో తెలుపబడింది

ఈ విద్యుత్ కేంద్రానికి యంత్రాలు తరలించు వరకూ అవి దేశీ పనులు మందే సరళంగా అవుతాయి.

1983 84 లగాని ఉత్పత్తి ప్రారంభించాలగున ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు నిర్ణయిస్తారు ఈ పథకం అమలుకు రు 18 కోటి 10 లక్షలు మించకుండా ఖర్చు అవుతుంది.

కాంగ్రెస్ వాదులను భయపెడుతున్న "ప్రతిపక్షాలు"

శ్రీ పాయ్ ఏమర్శ

పుణిపాల్ మార్చి 6

ప్రతిపక్షపార్టీలు కాంగ్రెసు కార్యకర్తలను భయపెడుతున్నాయని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడిక్కడ తెలియజేశారు

పథకాలు తమ విధానాలు ఆమోదయోగ్యంకాలేదని తెలుసుకున్న ప్రతిపక్షాలు ఈఎత్తుగడలను అనుసరిస్తున్నాయని ఆయన విమర్శించారు

ఉడిపి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న శ్రీ పాయ్ కేంద్రమంత్రి ఇక్కడ నిన్న తన పథకాలు మాట్లాడుతూ పై విధంగా అన్నారు హిందాయిత్ తప్పులు, ద్వేషం దేశానికి మంచిదికాదని చెప్పారు

అత్యవసర పరిస్థితిని రద్దుచేయవలసిందిగా ప్రతిపక్షాల చేస్తున్న డిమాండ్ ఎన్నికల స్టంట్ మాత్రమేనని వారి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎలాంటి అవరోధం లేదని అన్నారు.

రాయ్‌బరేలీలో ఇంటింటా ప్రచారం

రాయ్‌బరేలి మార్చి 6

రాయ్‌బరేలినుండి పోటీ చేస్తున్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని అత్యంత ఎక్కువ మెజారిటీతో గెలిపించేందుకు కాంగ్రెస్ సేవాదళ మహిళా కార కర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గంలోని ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.

మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తున్న మొరార్జీ

10 మంది రాజ్యసభ కాంగ్రెస్ సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 6

విచ్ఛిన్నకర విద్యాంశ శక్తులను తిరిగి తలెత్తటానికి దోహదంచేసే ప్రయత్నాలను విరమించవలసిందిగా రాజ్యసభ కాంగ్రెస్ సభ్యులు 10 మంది జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్‌కి విజ్ఞప్తి చేశారు.

ఒకవైపున శ్రీ మొరార్జీదేశాయ్‌ని ఆయన మురాలు జనతా పరుస్తున్నవారు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికల సభలలో గలాటాలు సృష్టిస్తున్నారని మరోవైపున శ్రీ దేశాయ్ శాంతియుత పరిస్థితులను సంరక్షించాలని కోరుతున్నారని అన్నారు.

ప్రకటనపై శ్రీయుతులు వర్మబండ్ జైన్, వి ఆర్ ముంజా భీష్మనారాయణసింగ్ మరో 7 గురు ప్రకటనపై సంతకాలు చేశారు.

బూటకపు వివాదాలు

ప్రజలను తప్పుదారి పట్టించేందుకు బూటకపు వివాదాలు లేస్తూ, అధికారాన్ని హస్తగతం చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్న శ్రీ మొరార్జీ దేశాయ్, ఆయన సహచరులు కుటిల యత్నాలవల్ల అత్యవసర తతతో వుండాలని ఓటర్లకు 12 మందిపార్లమెంటుసభ్యులు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యాన్ని గురించి, ప్రజా జీవితంలో నైతిక విలువలగురించి చెప్పుతున్న శ్రీ మొరార్జీ దేశాయ్ నిర్మాణాత్మకమైన ఎలాంటి కారణాలు లేకుండానే జీవరాజ్ మెహతాను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించటానికి కారకులని వారు తెలిపారు.

పార్లమెంటు, ప్రధానమంత్రి పరిహాసను పెడచెవిని పెట్టి స్వర్ణ నియంత్రణను అమలు చేసింది శ్రీ దేశాయ్ మాత్రమేనని చెప్పారు.

లెజిస్లేటర్లను ఉత్తేజపరచటంద్వారా, ప్రజాతంత్ర పద్ధతులలో ఎన్నికైన గుజరాత్ శాసనసభ పని చేయకుండా చేయటానికి, ఆయన చేసిన యత్నాలు, శాసన సభ రద్దుకు ఆయన విరాహారదీక్ష జరిపిన విషయం ఇంకా ప్రజలు విస్మరించలేదని వారు తెలిపారు.

రాష్ట్రం తీవ్రమైన కడుపు పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో, వారి బాధలను తొలగించటానికి రాష్ట్రపతి పాలనా పొంతనలేదని వారన్నారు.

మతతత్వశక్తులను బహిరంగంగా ప్రోత్సహించడం ద్వారా శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, జగజీవన్‌రామ్‌లు ఇప్పటికి దేశానికి ఎంతో నష్టం చేశారన్నారు.

ఆర్ ఎస్ ఎస్ జమాతేఇస్లామీ ఇరువురు పెంచి పోషించిన మతతత్వశక్తులు తిరిగి నీరు నాయకత్వాన తల ఎత్తుతున్నాయని వారు విమర్శించారు.

ప్రకటనపై శ్రీయుతులు వర్మబండ్ జైన్, వి ఆర్ ముంజా భీష్మనారాయణసింగ్ మరో 7 గురు ప్రకటనపై సంతకాలు చేశారు.

అధికారంలోకివస్తే 42 వ రాజ్యాంగ సవరణను రద్దు చేస్తామని చరణ్ సింగ్

తర్కర్‌దాద్రి (హరియానా), మార్చి 6

కాంగ్రెస్‌పార్టీ గుత్తపెట్టుబడిదారులకు సహాయం చేసింగాని దళితవర్గాలను విస్మరించిందని జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

రేవారీ, రూడార్, భివ్‌కార్‌లలో జరిగిన బహిరంగసభలలో ఆయన విస్తృత మాట్లాడుతూ కుటీర పరిశ్రమలను, లఘుపరిశ్రమలను పోత్సహించి పున్నట్లయితే అనేకమందికి ఉపాధి లభించేదని అన్నారు.

తమ పార్టీ అధికారంలోకి వస్తే 42 వ రాజ్యాంగ సవరణను రద్దు చేస్తుందని పౌర హక్కులను పునరుద్ధరిస్తుందని అన్నారు.

రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ పోటీ చేస్తున్న నియోజక వర్గంలో తర్కర్‌దాద్రి వుంది.

ఆహార ధాన్యాల దిగుమతి చేసుకొనేందుకు వెచ్చించిన మొత్తాన్ని వ్యవసాయ రంగంపై అప్పు చేసినట్లయితే దేశం స్వయం సమృద్ధిని సాధించేదన్నారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ చెన్నారెడ్డి కేంద్ర మంత్రివర్గంలో వున్నప్పుడు ఆయన ఎన్నిక చెల్లనేరదని హైకోర్టు తీర్పు నిచ్చిందని అప్పుడు ఆయన్ను రాజీనామా చేయవలసిందిగా ప్రధాని సలహా యిచ్చారని ఆ సలహానే ప్రధాని పాటించి వుంటే బాగుండేదని అన్నారు.

'జనతాపార్టీ ఎన్నికల ప్రణాళిక ప్రగతిశీలమైంది' : మార్క్సిస్టునాయకుడు శ్రీ రామమూర్తి కితాబు

బొంబాయి, మార్చి 6

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకంటే, జనతాపార్టీ ఎన్నికల ప్రణాళిక మరింత ప్రగతిశీలమైందని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో నాయకులు శ్రీ పి. రామమూర్తి నిన్న ఇక్కడ తెలియజేశారు. ఇతర మితవాద పార్టీల మాదిరిగానే కాంగ్రెస్‌పార్టీ కూడా మితవాదపార్టీ అని అన్నారు.

బొంబాయి వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనతాపార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే పౌర హక్కులను పునరుద్ధరించక తప్పదని కార్మికుల హక్కులను పునరుద్ధరించక తప్పదని ఆయన అన్నారు.

జనతాపార్టీ కార్యక్రమాలపై తమ పార్టీకి ఎలాంటి అవగాహన లేదనిఅన్నారు. పౌర హక్కుల పునరుద్ధరణ పీట్ల పద్ధతులపై మాత్రమే అవగాహన వుందని అన్నారు.

జనతాపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత ప్రాతిపదికగా రాజకీయ శక్తుల విభజన జరగలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పౌర హక్కుల పునరుద్ధరణపై రాజకీయ శక్తుల విభజన జరిగిందని అన్నారు.

పట్టణ, గ్రామీణప్రాంతాలలో కాంగ్రెస్ వ్యతిరేక విప్లవ వుందని తాను భావిస్తున్నానని అన్నారు.

19 మంది అరెస్టు

జమ్మూ మార్చి 6

ఇక్కడికి 85 మైళ్ళ దూరంలోగల కాటేవద్ద పోలీసుస్టేషన్‌పై రాళ్ళు విసిరారన్న కారణంగా 19 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల సభలో అల్లరి చేయటానికి ప్రయత్నించిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారని పోలీసు వర్గాలు తెలిపాయి

అటుతరువాత గుంపులు పోలీసుస్టేషన్‌కు వెళ్ళి అరెస్టు చేయాలంటిన వ్యక్తిని విడుదల చేయాలని కోరుతూ రాళ్ళు విసిరారు.

ముస్లిం, క్రైస్తవ విద్వేషి జనసంఘ్

మంగుళూరులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిశితవిమర్శ

మంగుళూరు, మార్చి 6

జనతాపార్టీ భాగస్వామి అయిన జనసంఘ్ ఎప్పుడూ "హింసాకాండకే కట్టుబడి ఉంటుంది. ముస్లిం, క్రైస్తవుల సంక్షేమాన్ని వ్యతిరేకిస్తోంది" అని ప్రధాని శ్రీమతి గాంధి నేడిక్కడ అన్నారు.

కర్ణాటక ఎన్నికల పర్యటన ముగింపు సందర్భంగా ఆమె మధ్యాహ్నం నెహ్రూ మైదాన్ బహిరంగ సభలో ప్రసంగించారు.

అర్. యస్. యస్. రాజకీయ విభాగమే జనసంఘ్ స్వాతంత్ర్యానికి ముందే అర్. యస్. యస్. హింసాకాండను ప్రచారం చేసింది. అంతకన్నా హీనమైన దేమంటే అర్. యస్. యస్. దేశ స్వాతంత్ర్యానికే వ్యతిరేకంగా పని చేసింది. పరాయి పాలకుల నుండి స్వాతంత్ర్యం సాధించడానికి సర్వస్వం త్యాగం చేసిన స్వాతంత్ర్య పోరాట యోధులు ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసింది. నిజానికి స్వాతంత్ర్య యోధులకు వ్యతిరేకంగా పనిచేసింది. ఆర్. ఎస్. ఎస్. చేతులు కలిపింది అన్నారు.

దక్షిణ కనరాలో రెండు నియోజక వర్గాలలోనూ కాంగ్రెస్ వారిపై పోటీ చేస్తున్న ఇద్దరూ జనసంఘీయులే జనతా టిక్కెట్టుపై వారు పోటీ చేస్తున్నారు.

"జనతా ముద్రతో వారు పోటీచేస్తున్నారు. కానీవారు జనసంఘ్ వారన్నమాట నిజం, జనసంఘ్ ప్రజాశత్రువు" అన్నారు.

దక్షిణ కనరాలో ముస్లిం, క్రైస్తవ ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

కర్ణాటకలో పర్యటనపై శ్రీమతి గాంధి ఇక్కడికి చేరువలోని బాజ్‌పే విమానాశ్రయానికి బెంగుళూరు నుండి వచ్చారు ముఖ్యమంత్రి శ్రీ ఉర్స్, ఉడిపి నుండి పోటీచేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి శ్రీ టి ఎ. పాయ్, మంగుళూరు నుండి పోటీ చేస్తున్న జనార్దనపూజారి స్వాగతం పలికారు.

హోలీ శుభాకాంక్షలు

ఈ రోజు హోలీ పండుగ జరుపుకున్న వారందరికీ ప్రధాని శుభాకాంక్షలు అందజేశారు. ఈనెల పండుగ రానున్న సందర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

హోలీ ప్రజాతంత్రయుతమైన పండుగ. ఇందులో అన్నికులాలు, తరగతులు పాల్గొంటాయి ఇది మన ప్రజల విన్నత్వానికి ప్రతీక అన్నారు.

జనతాపార్టీతో మార్క్సిస్టుల అపవిత్రపొత్తు

పెనుగొండలో శ్రీ రాజశేఖరరెడ్డి విమర్శ : వేయిపైకిళ్లతో ర్యాలీ

పెనుగొండ మార్చి 5

మితవాదులకు భూస్వాములకు ప్రాతినిధ్యం వహిస్తున్న జనతాపార్టీతో మార్క్సిస్టుపార్టీ ఎన్నికల పొత్తు కుదుర్చుకొనటాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వర్గసభ్యులు శ్రీ పీలం రాజశేఖరరెడ్డి నేడిక్కడ తీవ్రంగా విమర్శించారు

నరసాపురంలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వంకా సత్యనారాయణ విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన బహిరంగ సభ జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మద్దాలి వెంకటస్వామి సభకు అధ్యక్షత వహించారు

పేద ప్రజానీక సమస్యలపై దళారీలుగా కృషి చేస్తూ వారి ప్రతినిధిగా కమ్యూనిస్టు పార్టీ నిన్నటి వరకు పోరాడుతూ వుండగా మార్క్సిస్టుపార్టీ మితవాద భూస్వాముల ప్రతినిధి అయిన జనతాపార్టీతో కలసి ప్రజానీకానికి ద్రోహం చేస్తోందని ఆయన విమర్శించారు.

ఈ పొత్తు కుదుర్చుకోవటం ద్వారా మార్క్సిస్టుపార్టీ తన మీద వున్న ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, ప్రజావ్యతిరేక శక్తులను చేపట్టినపుడు ప్రజలంగా నిలబడి ప్రభుత్వాన్ని వ్యతిరేకించిందని అన్నారు.

మితిమీరిన మెజారిటీతో కాంగ్రెసు ప్రభుత్వం యదేచ్ఛగా వ్యవహరించకుండా దాని మెజారిటీని తగ్గించాలని కోరారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ అత్తిలూరి సర్వేశ్వరరావుమార్క్సిస్టుపార్టీ కనీస మర్యాదను పాటించకుండా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వంకాపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు, ఎన్నికల మేజారితో జనతాపార్టీతో మార్క్సిస్టుపార్టీ కలవటాన్ని బహిరంగా ఖండించారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ వంకా సత్యనారాయణ ప్రసంగిస్తూ పేదలకు చేస్తున్న సేవలను పురస్కరించుకొని విజయాన్ని చేకూర్చ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. జనతా, మార్క్సిస్టుల ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

వేయి పైకిళ్ళ ర్యాలీ

పెరవలి, ఏలేటిపాడు, పిన్నక్రు, పెనుగొండల మీదుగా వేయి పైకిళ్ళతో కార్యకర్తలు ర్యాలీ జరిపి బహిరంగ సభకు చేరుకున్నారు.

జనతాపార్టీ కాశ్మీర్ యూనిట్ తిరుగుబాటు

జమ్ము, మార్చి 6

జనతాపార్టీ కేంద్ర కమిటీ చేసిన రద్దును, పోటీ నుండి అంబేద్కర్‌సింగ్ తన సంహరణను జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పార్టీ సంఘం అంగీకరించ లేదు.

జమ్ము పార్లమెంటరీ నియోజక వర్గానికి జనతా సభ్యుడు షేక్ అబ్దుల్ రహమాన్ ఉధంపూర్‌కు శ్రీ ఓంప్రకాశ్‌ను జనతా సింగ్‌ను రాష్ట్ర జనతాపార్టీ పూర్తిగా అంగీకరించి పోటీ చేస్తోంది.

రాష్ట్ర కమిటీకి కేంద్ర కమిటీ నిన్న రద్దు చేసింది. పోటీ నుండి విరమించాలని అంబేద్కర్‌సింగ్‌ను "కోరింది"

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

మద్రాసు మార్చి 6

మద్రాసు సెంట్రల్ - హౌరాల మధ్య నడిచే ఒక కొత్త సూపర్‌ఫాస్టుఎక్స్‌ప్రెస్- కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌ను నేటి ఉదయం రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ వి. యం కౌల్ ప్రారంభించారు.

ప్రారంభంలో ఈ ఎక్స్‌ప్రెస్ వారానికి రెండుసార్లు నడుస్తుంది.

ఈ రైలు రెండు మొదటి తరగతి, 7 రెండో తరగతి స్లీపర్ కోచీలు. ఒక పాంట్రీకార్ 2 రెండో తరగతి కోచీలు, రెండు బ్రేక్ వ్యాన్లు మొత్తం 17 కోచీలు వుంటాయి.

52 మొదటి తరగతి బెర్తులు, 573 రెండో తరగతి స్లీపర్ బెర్తులు 160 రెండో తరగతి సీట్లు వుంటాయి.

మద్రాసు నుండి ఆదివారం, మంగళవారం, హౌరానుండి సోమవారం, బుధవారం ఈ ఎక్స్‌ప్రెస్ నడుస్తుంది.

మొత్తం 1660 కిలోమీటర్ల దూరం యీ ఎక్స్‌ప్రెస్ ప్రయాణకాలం25 గంటలు మాత్రమే ప్రస్తుతం ఈరెండు స్టేషన్లమధ్య మద్రాసు - హౌరా మెయిల్ ప్రయాణ కాలం 32 గంటలు తీసుకుంటున్నది.

మద్రాస్ - హౌరాల మధ్య విజయవాడ, భద్రాచలం, భువనేశ్వర్‌లో మాత్రమే ఈ ఎక్స్‌ప్రెస్ ఆగుతుంది.

ప్రధాని బీహార్ పర్యటన

పాట్నా మార్చి 6

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 14 నుండి బీహార్‌లో పర్యటిస్తారు.

కార్మికులకు బోనస్, ట్రేడ్ యూనియన్ హక్కులకై కమ్యూనిస్టు అభ్యర్థులకే మీ ఓటు

లేఖలు

నాయీ బ్రాహ్మణ వృత్తిదార్ల, కళాకారుల సమస్యలు తీర్చరా?

మహాశయా!

వెనుకబడిన కులములలో నాయీ బ్రాహ్మణ ఒకటి ప్రధానంగా పేర్కొనదగింది. వీరి అభ్యున్నతికై గత 40 ఏండ్లుగా సంతంపెట్టి అతిరామంగా కృషి సాగిస్తూ తగిన సహాయాలైన ప్రభుత్వం వారికి ఎన్ని వర్యాయ ముల విజ్ఞప్తులద్వారా, స్వయంగా ప్రభుత్వాధికారులకు తెలుపుకొని, మహజర్లు సమర్పించటంద్వారా మనవిచేసినా తగిన ఏర్పాట్లు జరగలేదు.

విజయవాడలో గాని, ఆంధ్రదేశంలో తదితరపట్టణాలలోగాని అయా ఊళ్ళలో ముఖ్యమైన సెంటర్స్‌లో షెడ్డులు నిర్మించుట

విజయవాడ కృష్ణానది ఒడ్డున పుష్కరాల రేవువద్ద గతించిన తమ వారికి కర్మకాండలు జేయువారికి సాంప్రదాయకమైన క్షురకర్మచేయు క్షౌర వృత్తిదారులు నిమిత్తం కూడా ఎండా వానల బారినుండి వలయు రక్షణకు తగిన షెడ్డులు నిర్మించుట

పై విధంగా షెడ్డులు నిర్మించుటవలన క్షౌర వృత్తిదారులేగాక, క్షౌర కర్మలు చేయించుకొనువారికి తగిన సదుపాయము కాగలదు.

దోలు, సన్నాయి, కిలార్నెట్టు, వాద్యస్వరం దప్పు మొదలగు వివిధ మంగళ వాయిద్యముల కళాకారులకు విజయవాడ తనకదుర్గాంధ్ర దేవస్థానంలోను, ఆంధ్రప్రదేశ్‌లో తదితర పెద్ద పెద్దదేవస్థానములలోనూ మరియు వివిధ రేడియో స్టేషన్‌లలోనూ, విలయ విద్వాంసులుగా నియమించుట.

కనకదుర్గ దేవస్థానములో సంగీత కళాశాల ఏర్పాట్లు గావించి, విజ్ఞులైన వాయిద్య కళాకోవిదులను ఉపాధ్యాయులుగా నియమించి, తర్ఫీదులు, నభ్యసించు వారికి వీలు కల్పించుట.

పై కార్యక్రమాలు సక్రమంగా జరుగునట్లు ప్రత్యేక శ్రద్ధతో చూచుకొనుటకు దేవస్థాన ట్రస్టీ బోర్డులలో మెంబరులుగా నాయీ బ్రాహ్మణులలో పెద్దలు యోగ్యులయిన వారిని కూడా తీసుకొనుట

అందువలన మంగళవాద్య, కళాకారులకు జీవన తెరువు ఏర్పడి తర్ఫీదుల అభివృద్ధికి తగిన ప్రోత్సాహం లభించగలదు.

సహకార సంఘములుగా ఏర్పడిన ప్రభుత్వమువారు యిస్తున్న రుణాలు కూడా పుచ్చుకొనుటలో చాలా ఇబ్బంది అవుతుంది. అందరికీ ఒకేదరా కాకుండా అన్నదిన్నపుడు ఎవో కొద్దిమందికి మాత్రమే సకాలములో యిచ్చి చాలామందికి ఎగవేయుట జరిగి, తతిమ్మా వారంతా బాధపడుట జరుగుచున్నది. సహకార సంఘములు కూడా అనవసరమనిపించి చీటిక లేర్పడుచున్నవి గాన అందరికీ, ఒకే న్యాయము రుణాలు యివ్వటం మేలు. లోనుగా డబ్బు యిస్తుండా, సామాగ్రి కొని యిస్తున్నారు. ఇందువలన తమకు ఇచ్చిన సామాగ్రి అంతగా నష్టక అసంతృప్తి కెందుచున్నారు ఆ సామాగ్రి కూడా అంతగా బాగుండుటలేదు గాన డబ్బు యిచ్చినట్లైతే ఎవరికి నచ్చిన విధంగా వారు తమకు వలసిన సామాగ్రిని కొనుక్కొని బిల్లు అందజేయుదురు

వాద్యకళాకారులు కేవలం నాయీ బ్రాహ్మణ వర్ణము వారే గాక దూదేకుల కుమ్మర, రజక హరిజన వర్ణములవారుకూడ గలరు. వారికికూడా యీ అవకాశములు వర్తింపజేయాలి.

కనుక ప్రభుత్వమువారు ఈ విషయాలు గమనించి తగిన ఏర్పాటు చేసి త్వరలోనే అవకాశములు కలుగచేయు విధంగా మరి మరీ విజ్ఞప్తి చేస్తున్నాము

ఇట్లు

దుర్గా దారుల

ప్రధాన కార్యదర్శి,

విజయవాడ నాయీ బ్రాహ్మణ అసోసియేషన్

విజయవాడ 1

ఇల్లెందులో టైపు పరీక్షా కేంద్రం అవశ్యకత

మహాశయా

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా కేంద్రం ఇప్పటి బొగ్గు గనులు వున్నాయి తాలూకా, మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టు పోస్టు మొదలగు కార్యాలయాలు ఎన్నో కలవు రెండు వందయాభై సమితి కార్యాలయాలు జూనియర్ కాలేజి హైస్కూలులు, ప్రాథమిక పాఠశాలలు వున్నాయి ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ స్కూల్ కూడ ఇప్పటికే వుంది పట్టణ జనాభా సుమారు 20 వేల వుండింది ఈ తాలూకా చాలా వెనుకబడిన ప్రాంతం పట్టణంలో అధిక సంఖ్యాకులు కార్మికులు హరిజనులు, గిరిజనులు బంజారాలు వివసస్తున్నారు ఇప్పటి టైపు ఇన్‌స్టిట్యూట్ కలవు విద్యార్థులు, విద్యార్థినులు టైపు నేర్చుకొంటున్నారు పరీక్ష సెంటర్ ఇప్పటికలేని కారణంచేత పరీక్షా అధిక సంఖ్యలో కొత్తగూడెం ఖమ్మం పట్టణాలకు గా పరీక్ష సెంటర్‌లకు వెళ్ళి పరీక్షలు వ్రాయవలసి వస్తుంది ఇప్పటి టైపు షార్టుహాండ్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత అతిగా వుంది

టైపు ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహకులుకూడా యీ విషయ ఇప్పటి దూరదేశమై పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు ప్రయత్నాన్ని త్వరితగతిని ఎక్కువగా తీసుకుంటారు

ఇలేదు నిర్వహించబడుతున్న టైపు ఇన్‌స్టిట్యూట్ నీటి తెప్పలు పరిశీలించి ఈ ప్రాంతపు విద్యార్థులు విద్యార్థులు

కనుక ప్రభుత్వమువారు ఈ విషయాలు గమనించి తగిన ఏర్పాటు చేసి త్వరలోనే అవకాశములు కలుగచేయు విధంగా మరి మరీ విజ్ఞప్తి చేస్తున్నాము

ఇట్లు

కె. రామచంద్రరావు

కార్యదర్శి

ఇల్లెందు

వాగ్దానాల అమలుకు ఎంతకాలం?

మహాశయా!

ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌బోర్డులో 3 సం. క్రితం యల్. ఇ. ఇ. డిప్లొమా హోల్డర్లను హైఎవర్ కమిటీచే ఎంపిక జరచి వంద నెలకు రు 250/. స్టయిపండుమీద హాఫ్ ఎ మిలియను జాబ్ స్కీములో నియమించాలి. వారికి గౌరవ ముఖ్యమంత్రి గా విద్యుత్ శాఖామాత్యులు, మరియు ఏ. డి. బోర్డు చైర్మన్ శ్రీ వార్ల తాతారావుగారు గౌరవ ప్రదమైన రెగ్యులర్ పోస్టులలో నియమించెదమని వాగ్దానము లిచ్చినారని ఇంతవరకు ఏమీ చేయలేదు వారి భవిష్యత్‌కు ఇది ఎంతగానో గొడ్డలి పెట్టు. త్వరలో వాగ్దానములు నెరవేర్చి, వారిని హోల్ ఎ మిలియన్ జాబ్ తీసుకొన్న రోజునుండి సర్వీసు రెగ్యులర్ చేయవలయుకదా!

సి. రాజగోపాల్

తణుకు.

రు. 200 బకాయి: 8 ఏళ్ళ వెట్టిచాకిరీ

ఆర్యా!

తూర్పుగోదావరి జిల్లా పొన్నమండలో హరిజనుడు కండిలా నూకాలు 8 సంవత్సరాల క్రితం రు. 200 అప్పు చేశాడు

ఆ పాపానికి గత ఎనిమిదేళ్ళుఅప్పిచ్చిన పోలిపిట్టి దివతన్న (కాదేపల్లిపాడు)కు వెట్టిచాకిరీ చేస్తున్నాడు కోడుకు వెళ్ళిపోయినా జనం లేకపోయింది యజమాని డిక్రీ పొందాడు. నూకాలుకు విముక్తి రాలేదు గ్రామ పెద్దలకు విషయం చెప్పాడు పొన్నమండ మునసబు నూకాలును పిలిచి వెట్టిచాకిరీ చేయాలని మందలించాడు దిక్కుతోచని నూకాలు వచ్చిమగోదావరికి తిరిపోయాడు ప్రభుత్వం దీనిపై దర్యాప్తు జరిపి నూకాలుకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

మోకా తాతారావు

పొన్నమండ

మంజూరైన ఇళ్ళస్థలాలు యివ్వటంలో యింత జాప్యమా?

మహాశయా!

నంద్యాల మునిసిపాలిటీ సంవత్సర క్రితం తన అధీనంలోవున్న మునిసిపాలిటీ ఇండ్ల స్థలాలను స్వంతి గృహములేని మునిసిపల్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సుమారు 30 మందికి మంజూరు చేసింది. కాని అవి ఇంతవరకు వీరవారైన ఆ ఉద్యోగులకు స్వాధీనము కాలేదు అధికమైన అద్దెలు చెల్లించి, వీరు బాలాజీ పడుతున్నారు ఆ యిండ్ల స్థలములకు ధరను నిర్ణయించి నంద్యాల సబ్‌కలెక్టరుగారు, కర్నూలు జిల్లా కలెక్టరు గార్కి అప్రూవల్‌కు పంపారు.

కాని ఇంతవరకు మాకు ఆ స్థలములు స్వాధీనంకాలేదు ఇంతఆలస్యము కావటము చాలా శోచనీయంగా వున్నది అందువలన ప్రభుత్వం వారు వెంటనే శ్రద్ధ తీసికొని ఆ స్థలములు మాకు స్వాధీనము అగుటకు ఉత్తర్వు లివ్వాలి జిల్లా కలెక్టరు గారు వెంటనే తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాము

పి. సుబ్రహ్మణ్యన్న

టీచరు పి. వి. పి. యిడి.

మునిసిపల్ హైస్కూలు, నంద్యాల

కర్నూలుజిల్లా.

మొగల్‌రాజపురంలో నీటి యిబ్బంది

మహాశయా

విజయవాడ మొగ్గలాజపురంలో కొండగట్టుమీద నివసిస్తున్న పేలాది పేద హరిజనులు వెనకబడిన తరగతికిచెందిన వారు ఎన్నో సంవత్సరముల తరబడి నీటి యిబ్బందికి గురై చాలా బాధలు పడుతున్నారు. సంవత్సరం పొడువునా నీటి ఎద్దడి యిక పోతే ఎండలు యిక్కట్లు చెప్పనవసికాదు. ఇది యిలావుండగా యిళ్ళల్లో కుళాయిలు వున్నవారికి కూడా సరిగా నీరు రాదు రోజుకు ఒకపూట మాత్రమే అదికూడా అరిగంట మాత్రమే నిన్నటిధార వస్తుంది.

చుట్టుపుంట నుండి శీతారాంపురంలోని ఎర్రగడ్డ స్కూలువరకు కుళాయిలో నీటి ధార కాగావస్తుంది. కాని ఆప్రదేశ అనగా విద్యోదయ స్కూలునుండి మొగ్గలాజపురంలోని రాచిచెట్టు శివాలయం మాలపల్లి పాంతాలకు కుళాయిల్లో నీరు సరిగా ప్రవహించదు ఎందువలనంటే నిజాలాంధ్ర ప్రెస్ ప్రాంతంలో మూతలులేని కుళాయిలు నుండి ఏకధారగా ఎంతో నీరు వృధాగా రోడ్లమీద ప్రవహిస్తుంది అందువలన మొగ్గలాజపురంలోని ఎత్తయిన కొండగట్టు పాంతాలకు కుళాయిల్లో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయింది వలన నీరు సరిగా వస్తుపాంతదు

ఇకపోతే మొగ్గలాజపురంలో ముదుగు నీటి పారుదలకు ముదుగు కాలువలు లేవు ఇళ్ళలో నుండి ముదుగునీరు సందుల్లోను వీధుల్లోను రోడ్ల మీద ప్రవహిస్తుంది ఇళ్ళలోని చెత్తను పారవేయుటకు వీధుల్లో చెత్త కుండీలులేవు చెత్తను ఇళ్ళముందర రోడ్డుమీద పారవేస్తారు చెత్తా చెదారం ముదుగునీటితో నిండిన సందులు వీధులు భరించనాని దుర్గంధమయిన వాసన కొడుతాయి

మొగ్గలాజపురంలోని కొండగట్టుమీద నివసిస్తున్న పేలాది పేద ప్రజలకు సుదుగు దొడ్లు లేవు మధు గార్డెన్స్ నుండి కరంటు బావి జమ్మిచెట్టు, రామారావు వీధివరకు క్రొత్తగా నిర్మించే రోడుకు యిరువైపుల గల ఖాళీ స్థలమును గుహలు వెనకవైపు ఖాళీ స్థలమును పేద ప్రజలు మాగుదొడుగా వాడుకున్నారు ఈ ప్రదేశం భరించవలసిన దుర్గంధంతో నిండి చుట్టు ప్రక్కల నివసించేవారికి రోత పుడుతుంది

మధు గార్డెన్స్ నుండి, కరెంటు బావి, రామారావు రోడ్డు వరకూ డ్రయినేకిగాను నిర్మించిన గోతులమీద మూతలు లేవు రాత్రిపూట చీకటో రిక్షాలు, సైకిళ్లు బాటసారులు ఈ గోతులలో పడే ప్రమాదం వుంది

మధు గార్డెన్స్‌నుండి కరంటు బావి వరకు మరియు ఉద్యోదయ స్కూలు నుండి, రామచెట్టు గుమ్మడి తోట వరకు నీటి డ్రైనేజీ పాలు బాగుపడగానేలేవు. పైగా కాలిపోయిన బల్బులు నెలల తరబడి మార్చడం రాత్రిపూట చీకట్లో ప్రజలకు చాలా యిబ్బందిగా వున్నది.

మొగ్గలాజపురంలోని పేలాది పేద ప్రజల యిక్కట్లను అరికట్టాలంటే వెంటనే విజయవాడ స్పెషల్ ఆఫీసరుగారు తగిన చర్య తీసుకుని ప్రజలకు కావలసిన కనీస సదుపాయములను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను నీటి ఎద్దడిని నివారించుటకు గాను విద్యోదయ స్కూలువద్ద నుండి గాని జమ్మిచెట్టు వద్ద గాని బూస్టర్ పంపింగు వేసి నీటి ప్రవాహం ఎత్తయిన కొండ ప్రాంతాలకు వచ్చేటట్టు చేయాలి గిరిపురంలోని కొండగుహల వెనుక ఖాళీ స్థలంలో ఒక రిజర్వాయర్ ట్యాంకును నిర్మించాలి ట్యాంకుద్వారా మొగ్గలాజపురంలోని ఎత్తయిన కొండ ప్రాంతాలకు కుళ్ళాయిల్లో నీరు పుష్కలంగా లభించే అవకాశం కలదు మదుగుదొడ్లు, ముదుగునీటి కాలువలు, రాలినన్ని నీటి డ్రైనేజీ, చెత్తకుండీలు వగైరా అన్ని సదుపాయాలు చేయవలసిందిగా కోరుతున్నాను పేలాది పేద హరిజనులకు వెనుకబడిన తరగతికి చెందిన ప్రజలకు 20 అంశాల కార్యక్రమం క్రింద వెంటనే తగిన సదుపాయములు వసతులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది.

ఇట్లు,

కోట రామచంద్రరావు

మొగ్గలాజపురం

విజయవాడ

చెడిపోయిన బోరింగు!

మంచినీటికి కటకట

మహాశయా!

కొత్తగూడెంనుండి భద్రాచలం పోయే రోడు మధ్య మణుగూరు క్రాసు రోడ్డు ఎన్నో విజ్ఞప్తులు చేసిన పిదప ప్రయాణికుల, ప్రజల సౌకర్యార్థం మంచినీటి బోరింగు వేశారు

కానీ అది వెడిపోయి మూడు నెలలైంది మంచినీటి సౌకర్యం లేక ప్రయాణీకులు ఎన్నో బాధలు పడుతున్నారు. కనుక వెంటనే దాన్ని మరమ్మతుచేయించాల్సిందిగా అధికారులను కోరుతున్నాను.

ఇట్లు,

మోరంపల్లి పిరియా

కమ్యూనిస్టుపార్టీ అర్గనైజరు

15 మాసాలు గడిచినా జవాబైనా యివ్వలేరా?

మహాశయా,

రాష్ట్ర సమాచార పౌరసంబంధాల డైరెక్టరుగారికి టి. పి. ఆర్. ఓ. ఉద్యోగం నిమిత్తమై 1975 డిసెంబరు 30 న దరఖాస్తు రిజిష్టర్డు నంబరు 196 నంబరుగా జరిగింది దీనిపోటాలు నాకు సర్టిఫికేట్లతో సంబంధం వున్నది అని చెప్పుకొనేందుకు నేను వివిధ పత్రికలకు యిచ్చిన సమాచారాలు మొత్తం 16 వ్యాసాల ఒరిజినల్సుకూడా పంపించాను.

ఇది కాక కాలేజీలో చదివిన మూడు సంవత్సరాలలోను ప్లానింగ్ పోరం, ఎన్ యస్ ఎస్ ఎన్ ఎస్ వీగ్ మొదలయిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్‌గారి ధృవీకరణ లేఖను కూడా పంపించాను. దరఖాస్తు ముట్టినట్లు తేది 5-1-76 న ఎకనాలెడ్జి లెటరు వచ్చింది గానీ, జవాబు రాలేదు. మరల 22-3-76 న మరొక రిజిష్టరు రిమైండరు లెటరు పంపించటం జరిగింది. మరలకు. 7-7-76 నమరొకరిమైండరు సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగు ద్వారా పంపించడం జరిగింది. ఇంతవరకూ జవాబు లేదు.

రాష్ట్ర ప్రభుత్వం సమాచార శాఖ యీ విషయమై ఆలోచించి ఉద్యోగం కోసం పుత్సాహంతో ముందుకు రావాలనుకునే పాంతంవారి వాళ్ళను మొదటిలోనే యిలా నిరాశపర్చకుండా కనీస సంతృప్తినైనా కలిగించవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఇట్లు

కొయ్య రామకృష్ణారావు

తులసీగాం, ఇచ్ఛాపురం

శ్రీకాకుళం జిల్లా.

మహిళల సమాన హక్కులకోసం కమ్యూనిస్టులు నిరంతర కృషి

ప్రపంచంలో మా కుటుంబం లోనూ స్త్రీలకు సరైన సమానత్వం సాధించేందుకోసం కమ్యూనిస్టుపార్టీ లోని మహిళా సభ్యులూ, కమ్యూనిస్టుపార్టీ మొత్తంగానూ, పార్టీ వుట్టిన నాటినుంచీ పనిచేస్తూ వచ్చారు ప్రజల జీవన పరిస్థితులు మెరుగుదలకోసం నిరుద్యోగ నిర్మూలనకోసం స్త్రీలకు సమానమైన అవకాశాలకోసం, నిరక్షరాస్యతా నిర్మూలనకోసం, బాల బాలికల పంక్షేమం కోసం, మాతృత్వానికి సంపూర్ణ జీవితంలోగల విశిష్టస్థానం గుర్తించుకోసం స్త్రీలకు విద్య వృత్తి శిక్షణకోసం పనిచేసేందుకు వారికి గల హక్కుల కోసం కమ్యూనిస్టు మహిళా కార్యకర్తలు అర్థ శతాబ్దంగా అనల్పమైన కృషి చేశారు

1971 975 మధ్యకాలంలో దరలు చుక్కలంటి ప్రజలు కడగండ్లకు గురైనప్పుడు అత్యధిక మహిళలు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. అనేకచోట్ల దొంగనిల్వలను వెలికి తీయడంలో మహిళా కార్యకర్తలు విశిష్ట కృషి చేశారు

పాట్నా నగరంలో పేదలు నివసించే పేటలలో, కమ్యూనిస్టు మహిళా కార్యకర్తల కృషి ఫలితంగా 5 చౌకదుకాణాలు అదనంగా తెరవబడ్డాయి

గుజరాత్ రాష్ట్రంలో మురికి వాడలలో నివసించే పేద స్త్రీలకు వేల సంఖ్యలో రేషన్ కార్డులు యిప్పించడానికి కృషి చేశారు

బొంబాయి గాస్ కంపెనీ గాస్ ధరను పెంచడానికి పూనుకొన్నప్పుడు మహిళా కార్యకర్తలు మేనేజింగు డైరెక్టరును ఘెరావ్ చేసి. ధర పెంపుదల నిర్ణయాన్ని విరమింపచేయించారు.

పోరాటాల్లో మహిళల విజయాలు

బొంబాయి ఆంధ్రప్రదేశ్, పంజాబు లలో రేషనులను తగ్గించే ప్రయత్నం జరిగినప్పుడు మహిళా సంఘ కృషి ఫలితముగా ఆ నిర్ణయాన్ని పరిమింపచేయాల్సి వచ్చింది

బొంబాయిలోని పేశ్వాడీ ప్రాంతములో కొంపలు తూల్చే కార్యక్రమాన్ని ప్రతిఘటించి నిలుపు చేయించడమే కాకుండా, ముదుగునీటి పారుదలకు ఏర్పాట్లు చేయించడంలో, ఒకే గది వాటాలను మరమ్మతు చేయించడంలో మహిళా కార్యకర్తలు విజయం సాధించారు.

బొంబాయితోబాటు మహారాష్ట్రలో కిండర్ గార్టెన్లు బాలవాడీలు, పోషకాహార కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి మేఘాలయ గుజరాత్ రాష్ట్రాల్లో కమ్యూనిస్టు మహిళలు అటువంటి సంస్థలను, క్రిచీలను కూడా నిర్వహించారు.

బీహారులో 46 గ్రామాలకు శిక్షణపొందిన ఒక మంత్రసాని చొప్పున కేటాయించేయడంలో కమ్యూనిస్టు మహిళా కార్యకర్తలు ఎజయం పొందారు. శేరఘాలో 2000 మంది స్త్రీలకు ఉపాధికల్పించే వ్యయం ఉపాధి పథకాలను మహిళా కార్యకర్తలు నిర్వహిస్తున్నారు

1975 76 1976 77 సంవత్సరాల్లో కమ్యూనిస్టు మహిళలు దేశవ్యాపితంగా రెండు లక్షలమంది వయోజన స్త్రీలకు విద్య నేర్పారు

స్త్రీలపట్ల కళ్ళారంగాల్లో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా పాంతీయంగా స్త్రీలను అణచివుంచే సంప్రదాయాల్లో కమ్యూనిస్టు మహిళా కార్యకర్తలు ప్రతిఘటించి స్త్రీలకు సరైన న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారు అటువంటి వారికి కోర్టుల్లో ఉచిత న్యాయసహాయం అందజేశారు

కమ్యూనిస్టు మహిళలు, శాస్త్రీయ పోషణలింపట ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసంగల తదితర మహిళా కార్యకర్తలు చేసిన కృషి ఫలితంగా ఎంతోమంది రాష్ట్రంలో కొన్ని చట్టాలు చేయించుకోగలిగారు ఏ యువతి అయినా తన ఎదాహమైన తర్వాత ఎదేళ్ళకు హిస్తున్నారు

కమ్యూనిస్టు మహిళలు, ప్రజాతంత్ర భావాలు కలిగిన మహిళలు నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగానే బీహారు, పశ్చిమ బెంగాలు, ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాల్లో వరకట్నం నిషేధమైన నేరమైంది

20 అంశాల కార్యక్రమంలో స్త్రీలకు సంబంధించిన అంశాల అమలుకోసం కమ్యూనిస్టు మహిళా కార్యకర్తలు విశేష కృషి జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ మహారాష్ట్ర గుజరాత్, పశ్చిమ బెంగాల్, బీహారు రాష్ట్రాల్లో కాకట్టు పెట్టబడిన వస్తువులను పడ్డీవ్యాపారస్తులచేత వారికి తిరిగి యిప్పించడంలో కమ్యూనిస్టు మహిళా కార్యకర్తలు గణనీయమైన కృషి చేశారు

స్త్రీల విముక్తికి తీసుకోవాల్సిన చర్యలు

స్త్రీ జీవన పరిస్థితులు మెరుగుదలకోసం కమ్యూనిస్టుపార్టీ ఎలు పోరాటాలు నిర్వహించిం

1 మహిళలున్న హక్కుల విషయంలో అన్ని ప్రాంతీయ భాషల్లో ప్రత్యేక కరపత్రాలు ప్రచురించి ప్రచారం స్త్రీలను చైతన్యవంతుల్ని చేయాలి ఇందుకోసం రేడియో టెలివిజన్ వంటి ప్రచార సాధనాలు వినియోగించాలి

2. పేద స్త్రీలకు అర్హతగలిగిన వారికి ఉచిత న్యాయ సహాయం జరగాలి

3 నాంపిక పీఠాలకు గురిఅయిన స్త్రీలకు, ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఒక మహిళా నిలయం నెలకొల్పబడాలి

4 అన్ని రాష్ట్రాల్లోనూ వరకట్నాన్ని నిషేధిస్తూ మైన నేరంగా గుర్తించాలి.

5 భర్త లేక బాబలు, మరదలు, లేక ఆడబడుచులు, అత్తల కారణంగా స్త్రీలు ఆత్మహత్యకు పాల్పడిన సందర్భాల్లో నేరస్తులకు తగిన శిక్ష పడ్డించేందుకువీలుగా చట్టంలో మార్పులు జరగాలి

6 పార్య పుస్తకాలు స్త్రీ పురుష సమానత్వాన్ని లోపించేవిగా సవరించి బడాలి సమాజంలో ఈ అంశంపై వున్న మౌలిక దృక్పథాన్ని మార్చేందుకు కృషి జరపాలి

7. ఇళ్ళలో నడుములు విరిగి పనిభారం నుంచి స్త్రీలను విముక్తుల్ని చేసేందుకు వీలుగా వాడు పనిచేసే తావుల్లో సరళమైన దరలకు భోజన వసతిహాలు సప్లయ్ చేసే కాంటీన్లు ఏర్పాటు చెయ్యాలి గ్రామీణ ప్రాంతాల్లోను పట్టణ ప్రాంతాల్లోను తగినంతగా నీటి సరఫరా; తెలికగా అంటుకొని నిలకడగా మండే యిందనం సరఫరాకు ఏర్పాటు జరగాలి.

ఇళ్ళలో వాడుకొనే ప్రెషర్ కుక్కర్లు ఎలక్ట్రిక్ యిస్త్రీ పెట్టెలు వగైరాలపై పన్నులు రద్దు చెయ్యాలి.

నిరక్షరాస్యతా నిర్మూలన

సమాజంలో స్త్రీలు హీనంగా వుండటానికి వాళ్ళలోని విద్యా లేమీరేకే ప్రధాన కారణం 1971 లెక్కల ప్రకారం స్త్రీలలో అక్షరాస్యత కేవలం 18.7 శాతం మాత్రమే స్త్రీలలో నిరక్షరాస్యతా నిర్మూలనకోసం కమ్యూనిస్టుపార్టీ యీ క్రింది కర్తవ్యాలను నూచిస్తోంది.

1 పాలురతోబాటు సమానంగా బాలికలు విద్యాసదుపాయాన్నందుకు వీలుగా హైస్కూలు విద్య వరకు బాలికలకు ఉచితవిద్యాసౌకర్యం కల్పించాలి బాలికలకు ఉన్నతవిద్యాభ్యాసం కోసం స్టయిపెండులను స్కాలర్‌షిప్పులు విరివిగా ఇచ్చే ఏర్పాటు చెయ్యాలి

2 గ్రామీణ ప్రాంతాల్లో బాలబాలికలకు వేర్వేరు స్కూళ్ళుండాలి

3 దూర బాలిక అందరికీ ఒక మైలు దూరంలోపుగా స్కూళ్లు అందుబాటులో వుండాలి

4 స్కూళ్ళలో చేరిన బాలికలు అర్ధంతరంగా దదువుపుడాలించుకోకుండా వసతిగృహం పార్యపుస్తకాలు, యూనిఫారాలు, మొదలైన వాటిని ఉచితంగా సప్లయిచెయ్యాలి వయోజన స్త్రీల విషయంలో తేలికగా నీరు లభ్యమయ్యే ఏర్పాట్లచెయ్యాలి పెద్దకలి సౌచ్చ వంట పరికరాలను చౌకగా స్త్రీలకు అందించేలా చూడాలి అప్పుడేవాళ్లు స్వయం శిక్షణ పొందేందుకు అవసరమైన కాలం, ఓపికా లభ్యమవుతాయి

5 బాలికలు స్కూళ్ళకూ వయోజన స్త్రీలు వయోజన విద్యాకేంద్రాలకూ క్రమం తప్పకుండా హాజరవాలంటే వాటికి చేర్పించేటప్పుడు ఏర్పరచాలి తల్లులకోసమేకాకుండా చిట్టి చెల్లెళ్ళనూ చిన్న తమ్ముళ్ళనూ లాలించేందుకు యింటిదగ్గర ఉండి పోవలసినవాళ్ళు స్కూలు బాలికల కోసం కూడా యిలా అవసరం.

6. గ్రామీణ ప్రాంతాల్లో విద్యకోసం కేంద్ర, రాష్ట్ర స్థాయిలో రెండింట్లోనూ కూడా బడ్జెట్‌లలో సోమ్యూ కేటాయింపబడాలి

7 పెద్ద పట్టణాల్లోనూ, చిన్నపట్టణాల్లోనూ బాలికలకు హాస్టలు వసతి కల్పించబడాలి

8 శాస్త్రీయ సాంకేతిక శిక్షణ పొందేందుకు బాలురతోబాటు బాలికలకు కూడా అవకాశాలు కల్పించబడాలి

ఉత్పత్తిలో స్త్రీలకు పాత్ర

స్త్రీల విముక్తి జరగాలన్నప్పుడు, ఆర్థిక కార్యకలాపాల్లో వాళ్ళకిదాగా స్వాయత్తం వుండాలి. మంచి ఆదాయంవచ్చే ఉద్యోగాలు ఉండాలి. అప్పుడే వాళ్ళ విముక్తి సాధ్యమవుతుందని కమ్యూనిస్టులు విశ్వసిస్తారు.

ఈ తక్షణ కర్తవ్యం తీసుకోవడం అవసరమని కమ్యూనిస్టు మహిళలు కోరుతారు:

1 ప్రతి రాష్ట్రంలో మహిళల కోసం ఒక టెక్నికల్ స్కూలును స్థాపించాలి.

2 ప్రతి వర్గక్రమంలోను పురుషులతో సమానంగా స్త్రీలను బాలికలను అప్రెంటిస్‌లుగా తీసుకోవాలి

3 క్రాఫ్ట్స్‌మన్ ట్రెయినింగ్ యాక్టుకింద అప్రెంటిసిషిప్ యాక్టుకింద శిక్షణ పొందిన వారికి శిక్షణానంతరం ఉద్యోగం గ్యారంటీ వుండాలి

4 తొలి జనసంఘం పథకాలలో స్త్రీలు పాంతీయంగా పని చేస్తున్నారు వాటిలో 20 శాతం ఉద్యోగాలు స్త్రీలకు రిజర్వు చేయబడాలి

5 స్త్రీలు తమ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకొనేందుకు అవకాశాలు కలిగించాలి

6 ప్రతి డెవలప్‌మెంటుబ్లాక్‌లోనూ మహిళా పారిశ్రామిక సహకార వరకతి సంఘం ఒకటైనా స్థాపించబడాలి శిక్షణ ఉత్పత్తి కేంద్రాలు మార్కెటింగ్ సౌకర్యాలతోబాటు ఏర్పాటు చెయ్యబడాలి

7 కార్మిక స్త్రీలు వారికక్కడివున్నా ఏం చేస్తున్నా "ఎర్నిటీ బెనిఫిట్ చట్టాన్ని వాళ్ళకి వర్తింప చెయ్యాలి

8 వ్యవసాయం, గృహ నిర్మాణం మొదలయినవాటితో పాటు అన్ని రంగాలలో పనిచేసే స్త్రీలకూ సమానమైన పనికి సమానమైన వేతనం లభించేలా చేసే చట్టాన్ని చెయ్యాలి

9 ఎప్పుడైనా కాబట్టివ్వండి ఏ కారణంపైనైనా కానివ్వండి, ఏ శ్రామిక స్త్రీ అయినా పనిలో నుండి రిటైరైంది చెయ్యబడితే ఆమె ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక ట్రిబ్యూనలు వుండాలి.

10 ప్రతిఒక్క శ్రామిక స్త్రీ పిల్లలకూ అందుబాటులో వుండేలా పలు క్రిచీలూ బాలవాడీలు ఏర్పాటు చెయ్యబడాలి.

11. ప్రతిజిల్లా పారిశ్రామిక కేంద్రంలోనూ శ్రామిక స్త్రీల ఉపయోగార్థం పబ్లిక్ కిచెన్‌తో నడిచే హాస్టళ్ళు ఏర్పాటు చెయ్యబడాలి.

గ్రామీణ ప్రాంతాల్లో

[అ] గ్రామిక స్త్రీలకు వ్యవసాయ పని తరుణాల్లో క్రెచీలు ఏర్పాటు చెయ్యాలి

[ఆ] వారి నివాస ప్రాంతాలలో పరిశుభ్రమయినమంచినీటిఏర్పాట్లుకలిగివుండగలగాలి

[ఇ] ప్రతి గ్రామానికీ శిక్షణ పొందిన ఒక మంత్రసాని [దాయి] ని ఏర్పాటు చెయ్యాలి

పైన పేర్కొనబడిన డిమాండ్ల అమలు కోసం, కమ్యూనిస్టులు పార్లమెంటులో శాసనసభలలో, పంచాయతీలలో, ఎన్నికలు జరిగిన తదితర అన్ని సంస్థలలో తమ బలాబలాలను సమాజంలో స్త్రీల పాత్ర ముఖ్యమయిన విభాగం అనీ, పురుషులతో వారు అన్ని విధాల సమానులనీ కమ్యూనిస్టులు హృదయ పూర్వకంగా విశ్వసిస్తారు కనుకనే వారి డిమాండ్లను బలపరుస్తున్నారు.

స్త్రీలను విద్యాగంధాలేకుండా నిరక్షరాస్యులుగా వుంచి, తద్వారా వారిని ఉత్పత్తి క్రమంలో భాగస్వాములు కాకుండా వయోజన తరమైన ఉద్యోగులు కాకుండా నిరుద్యోగులుగా ఉంచినంతకాలం, సమాజంలో ఒక ముఖ్యమైన విభాగాన్ని జాతీయ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు కాకుండా ఆటంక పరచినట్లే అవుతుంది సమాజ ప్రగతిని క్రుంగ దియ్యడమే అవుతుంది.

శ్రీమతి విమలా ఫరూకీ

రంగస్థలి

నూజివీడు కళాశాల సాంస్కృతికోత్సవాలు

కృష్ణా జిల్లా నూజివీడు స్థానిక దర్శకప్పారావు కళాశాల సాంస్కృతికోత్సవాలు ఫిబ్రవరి 26 27 28 తేదీలలో జరిగాయి ఈ మూడు రోజుల కార్యక్రమాలలో ప్రముఖ రచయితలు శ్రీ ఆరుద్ర, శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ, డాక్టర్ తంబి, శ్రీమతి ఇందిరాదేవి ధనరాజ్ గిరి శ్రీ భమిడిపాటి రామగోపాలం, ప్రముఖ చిత్రకారులు శ

కమ్యూనిస్టులను గెలిపించండి - శ్రీ రాజేశ్వరరావు

(1 వ పేజీ తరువాయి)

వారు అర్థంకాదు అని నవుతూ మధ్య ఆయన చెప్పారు

శ్రీమతి ఇందిరాగాంధీ అనేక క్లిష్ట సమయాలలో నిలబడగల్గారు కాని చివరికి ఆమె కొడుకే ఆమెను ఓడించాల్గాడు కొడుకుని బాగుచేసుకోలేనంతటి శక్తులేకుండా ఎలా మిత్రులను మింగకూడదు ఏ సంకర్షణలేక పోయినా వారే కొడుకుని నాయకుణ్ణి చేయాలని ఆమెతల్లి పట్టింది నిగ్గ అశ్యాలి మానలేని కొందరు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ఆమె మెప్పుకోలు కోసం వంగమాడారు తయారై పోగిడి ఆమెని గోతిలో తోశారు

చివరికి సంజయ్‌గాంధీని వ్యతిరేకించే ముఖ్యమంత్రి పదవిలో ఉండడు అనేదాక వచ్చింది మంత్రులు జనాన్ని తీసుకు రావడం 7 నిమిషాల ప్రసంగంకోసం 30 లక్షలు ఖర్చు పెట్టడం వంటి అనేక నిర్వహణలు జరిగాయి

ఢిల్లీ, ఉత్తరాది రాష్ట్రాలలో జనవంతాన కుటుంబనియంత్రణ ఆపరేషన్లు పేదలయిన్న పీడియ్యకడంవంటి అనేకం జరిగాయి. ఈ పందర్భాలన్నిటికీ కు వివిధ రాష్ట్రాల శాసనసభల్లోను, పార్లమెంటులోను నిలదీసి అడిగింది. కమ్యూనిస్టు నాయకులు మాత్రమే. ఆ విషయాన్ను కాంగ్రెస్ వాదులు పైకం కపోవ్యంగా ఎలినందిందారు. యీనాటి జనతాపార్టీలో అందరూ అప్పుడు జైళ్ళలోలేరు. అయితే సంజీవరెడ్డితోసహా ఏ ఒక్కడు నోరు మెదపలేదు.

మెజార్టీఉన్న కాంగ్రెస్‌ముఖ్యమంత్రులిద్దరు తగిగిదాలని ప్రయత్నించినపుడు, అమెరికా పద్దతి అధ్యక్షపాలన మనపై రుద్దా అని ప్రయత్నించినపుడు దాటి సర్వినిటీని ఎదుర్కొన్నది కమ్యూనిస్టుపార్టీ మాత్రమే అని శ్రీ రాజేశ్వరరావు కరతాళధ్వనుల మధ్య చెప్పారు.

బెంగాల్‌లో శ్రీ రేవిపడగొట్టాలని ప్రయత్నించినపుడు అడిదారి. అంతరంగిక వ్యవహారమని చెప్పి తప్పుకున్నారు మార్క్సిస్టుపార్టీ నాయకులు. వంజయ్‌గాంధీని వ్యతిరేకించిన కాంగ్రెస్‌వాదులతో కేరళలో బెంగాల్‌లో ఇతర రాష్ట్రాలలో మాకు స్నేహం ఉంది ఇందులో దాచరికమేమీ లేదు. బెంగాల్‌లో ఇప్పుడు సంజయ్‌గాంధీ గ్రూపు వారు మాకు వ్యతిరేకంగా అభ్యర్థుల్ని నిలబెట్టారు, వారికి మార్క్సిస్టుపార్టీ సహకారం ఉన్నదని అని శ్రీ రాజేశ్వరరావు తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ పైకి రావడం తనకు అర్థం కావటంలేదని శ్రీమతి గాంధీ వ్యాఖ్యానించారు శ్రీ రాజేశ్వరరావు ప్రస్తావించి. కమ్యూనిస్టు పార్టీ పైకి రావడం సుస్పష్టంగానే ఉందని, కాంగ్రెస్ విధానాలను నిరసిస్తూ ఎన్నికలు చేసినప్పుడు పూర్వపు జనసంఘ్ నాయకులకు కాంగ్రెస్ టిక్కెట్లిచ్చిన దోటా స్పష్టంగా వ్యతిరేకిస్తున్నదనీ, కాంగ్రెస్ వాదులలో మందిపాదున్న దోట వారితో స్నేహంగా వుంటున్నదని శ్రీ రాజేశ్వరరావు స్పష్టపరిచారు. కేరళ, బెంగాల్‌లో కమ్యూనిస్టుపార్టీ పైకి రావడమనేది వివరించారు.

శ్రీమతి గాంధీ చేసిన తప్పులు. పాపాల పరిణామే ఊహాపోహలు లేకుండా చెత్తబుట్టలో పడివున్న మొరార్జీ హిమాలయాల్లో వున్న విజయలక్ష్మి పండిట్ వంటి వారు జనతా పేరుతో రావడానికి దారితీసిందని ఆయన చెప్పారు.

"పాపపరిహారార్థం తప్పులుఒప్పుకోండి, మీ అభ్యర్థులని తొలగించండి. అత్యవసర పరిస్థితిని ఎత్తివేయండి అని శ్రీమతి గాంధీని మేం స్పష్టంగా హెచ్చరించాం. అయినా వందిమాగధులు స్తోత్రాలతో ఆ మైమరచి గోతిలో తోశారు" అని శ్రీ రాజేశ్వరరావు అన్నారు

జనతాపార్టీ దువ్వటి ముసుగు తీస్తే అందులోని ఇండారం బయటపడుతుంది. జనసంఘం పాత పెద్దది వారి విధానాలు అందరికీ వస్తమే వారిప్పుడు గాంధీగారి వద్దులో సోషలిజం అంటున్నారు మరి గాంధీని హత్యచేసిందెవరు? కొత్త పార్టీ పట్టా పుచ్చుకున్నంత మాత్రాన వారు రాజకీయాలు వదిలెయ్యలేదు జనతా పార్టీ జాతీయకరణకు ప్రభుత్వ రంగంలో పెద్ద పర్వతమంతు వ్యతిరేకం.

వేర్పాటు అంకోళనలో ఇంధనం పూర్తి స్వతంత్రదేశం చేస్తూతున్న గొడు అత్యన్న ద్రవిడిస్తాన్, రాష్ట్రాలకు వేరాం నిర్ణయాది కారాలు కావాలని వాదించే డి ఎం కె, ఇంగ్లాండ్ వ్యవహారాలలో తోక్యం తప్పని వాదించే సంజీవరెడ్డి హరిజనులను పోలింగ్ బూతులకుకూడా రానియ్యని నియంత భరణ్ సింగ్, సోషలిజంతో ఒప్పందం కూడాలేని మురార్జీ ఇలాంటి వారంతా ఉన్న సంగతి మర్చిపోకూడదని శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు

రాష్ట్రాంగ పవరణలు తిరగ దోడాలన్న వారి వాదనే వెనక విగూఢంగా దూరాలోచన లున్నాయని గత30సంవత్సరాలు పెద్దూబులో చేరిఉన్న 186 సంగతిలో తప్పాల్సి తిరిగి కోరుల దయా దాక్షిణ్యాలకు పడిపెట్టే దుస్థితి ఏర్పడి వచ్చునని శ్రీ రాజేశ్వరరావు హెచ్చరించారు

ఇలాటి వారి కుతంత్రాలకు వేర్గాని కెదరమని మార్క్సిస్టుల ప్రయత్నం. అదెక్కడికి దారితీస్తుందో త్వరలోనే అయిన ఎడి పోకుండని ఆయన చెప్పారు

ప్రభుత్వంలో ఉండేది ఎవరైనా వారు ఏ పొరపాట్లు చేసినా నిర్భయంగా వ్యతిరేకించే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల్ని, దేశంలో ని 15 కోట్ల వ్యవసాయ కార్మికుల ఆమ సంపుటితనిర్వాందుకు ఆహోర్నాలు క్రమిస్తున్న విస్వార్థ సేవకుడు శ్రీ ఎల్లమందారెడ్డిని గెలిపించి వ్యవసాయ కార్మికుల పక్షమూలకి చేయూత నివ్వాల్సిందిగా శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తిచేశారు

ఎలాంటి విధానాలులేని జనతాపార్టీ: శ్రీ వి. బి. రాజు విమర్శ

విశాఖపట్నం, మార్చి 6

జనతాపార్టీ ఎన్నికల పార్టీ అని ఎ ఐ సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి బి రాజు అభివర్ణించారు ఆ పార్టీ తన కార్యక్రమాలను ఎలా అమలు జరుపుతుందో ఆశ్చర్యకరంగావుందని చెప్పారు.

నిన్న ఇక్కడ ఎన్నికల సభలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించిన తరువాత జనతాపార్టీ పుట్టిందని చెప్పారు దానికి కనీసం పొందిక ఎన్నికల చిహ్నంకూడాలేదు వి ఎన్. డి చిహ్నంపై పోటీచేస్తున్నది అందుచేత ఆ పార్టీ ప్రజాస్వామ్య కాంగ్రెస్‌అని క్రింద్రిస్తాయిలో ఎలాంటి పార్టీ నిర్ణయం లేదని, అటువంటివారు తమ హక్కులను ఎలా అమలుచేస్తారని ప్రశ్నించారు

ప్రతి సభలో హామీలకు మోసపోవద్దని చెప్తూ గర అదు సంవత్సరాల కాలంలో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని, అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ట ఎంతో పెరిగిందని అన్నారు పురోగమన వంచాలో దేశం ఇంకా ఎంతోదూరం నడవవలసి వుందని ఈ విషయాన్ని గమనించి జాగ్రత్తగా ఓటు చేయాలని ఆయన ప్రజలను కోరారు.

కాంగ్రెస్‌పార్టీ నాయకత్వాన దేశం దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తున్నదని చెప్పారు పాత పార్టీకి సుస్థిరమైన విధానం కాంగ్రెస్ పార్టీనేంటి పైద్ధాంతిక పరిపుష్టిగా వున్నపుడే దేశం పురోగమించగలదని చెప్పారు.

మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూల విధానాలను కాంగ్రెస్‌పార్టీ అమలుపరిస్తున్నదని అర్థిక, అంతర్జాతీయ, భాషా, విద్యావిధాన తదితర అన్ని విషయాలకు సంబంధించిన కాంగ్రెస్‌పార్టీకి నిర్దిష్టమైన విధానాలు, సిద్ధాంతాలు వున్నాయని అన్నారు జనతా పార్టీకి యితర పార్టీలకు ఎలాంటి సిద్ధాంతం లేకపోవడం వల్లనే అన్నారు హింసాయుత పద్ధతులలో విశ్వాసం గల ఆర్. ఎస్. ఎస్. మార్క్సిస్టుపార్టీలు వారితో చేతులు కలిపాయని చెప్పారు.

కేవలం కాంగ్రెసు పార్టీని నిందించడమే పనిగా పెట్టుకున్నవారిని తనలో చేర్చుకుంటున్నట్లు తోస్తున్నదని విమర్శించారు

ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడేందుకు ప్రతిరోజు ఆ పార్టీ రాజకీయాలనుండి విరమించుకున్న కొంతమందిని తనలో చేర్చుకుంటున్నది అటువంటి వారిని నత్రికలవారి ముందు నిలబెడుతున్నారని అన్నారు. ఇలా చేరిన వారిలో అధిక సంఖ్యాకులు కాంగ్రెసు వాదులున్నారని అన్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ దేశంలో, విదేశాలలో అనేక ఉన్నత పదవులు నిర్వహించారు అయితే ఆమె ఏనాడుకాంగ్రెస్‌లో లేదని అన్నారు. కేవలం కాంగ్రెసును దూషించటానికే కొంతమందిని చేర్చుకుంటున్నట్లు చేస్తున్నారని అన్నారు.

ప్రజాస్వామ్య కాంగ్రెస్ "ఫిరాయింపుదార్ల పార్టీ" అని విమర్శించారు 12 సంవత్సరాలపాటు శ్రీమతి గాంధీ సహచరుడుగా వున్న ప్రజాస్వామ్య కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ ప్రధాని నియంత అని విమర్శించడం వింతగా వుందని అన్నారు.

ఆశ్చర్యకరమేమంటే ప్రజరోజా ప్రజాస్వామ్య కాంగ్రెస్ తన విజయాని కంటే, జనతా పార్టీ విజయాన్ని గురించి చెపుతున్నదని అన్నారు.

మొరార్జీదేశాయ్, జగజీవన్‌రాంలు పొత్తు వింతగా వుందని అన్నారు ఎందుచేత సంటే కాంగ్రెస్ నాయకత్వానికి సంబంధించిన సమస్య అన్నింటికి శ్రీ జగజీవన్‌రామ్ కారణమని శ్రీ దేశాయ్ విమర్శించారని అన్నారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ మరణానంతరం రాష్ట్రపతి పదవికి శ్రీ జగజీవన్‌రామ్ పేరు సూచించబడగా, అదాయపు సంపద్ద వన్ను లెక్కలను ప్రభుత్వానికి తెలియజేసిన జగజీవన్‌రామ్ రాష్ట్రపతి పదవికి కాదు కదా, మంత్రిగా వుండటానికి కూడా పనికిరాడని శ్రీ దేశాయ్ వ్యతిరేకించారని చెప్పారు.

దారిద్ర్యం, నిరుద్యోగ నిర్మూలనే ప్రధాన సమస్య శ్రీ శంకర్‌ఘోష్

మజిపార్ మార్చి 6

దారిద్ర్యం, అసమానతలు, నిరుద్యోగ నిర్మూలన తదితరాలు దేశం ముందున్న ప్రధాన సమస్యలుగానే. ప్రతిపక్షాలు నిలదిస్తున్నప్పుడు ప్రజాస్వామ్యం నియంత్రత్వమూ అన్నది కాదని కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ శంకర్‌ఘోష్ తెలియజేశారు

గత 19 నెలల కాలంలో దేశం అర్థికంగా గణనీయమైన పురోగతిసాధించిందని దీన్ని అందరూ గుర్తించారని ఆయన అన్నారు ఇటీవలి కాలంలో దేశం వివిధ రంగాలలో సాధించిన పురోగతిని ఆయన వివరించారు.

ఉదయపూర్‌లో గత రాత్రి ఆయన ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతి ప్రజాస్వామ్య, సోషలిజం విధానాలను ప్రభుత్వం అనుసరించినందునే ఈ పురోగతి సాధ్యపడిందని అన్నారు

గతంలో ప్రతిపక్షకూటమిగా ఎన్నికలలో పోటీ చేసిన ఈ పార్టీలను ప్రజలు తిరస్కరించారని, తిరిగి జనతాపార్టీ రూపంలో అదే ప్రతిపక్షాలు ప్రజల ముందుకు వచ్చాయని అన్నారు.

ప్రజాతంత్ర పద్ధతులో ఎన్నిక కాబడిన ప్రభుత్వాలను ఈ పార్టీలు కూల్చివేయాలని అన్నారు వారు కనుక అధికారంలోకి వచ్చినట్లయితే గంపగోరం అరాజకత్వం సృష్టించబడుతుందని చెప్పారు.

కర్నాటకకు ఎ ఐ సి. సి పరిశీలకునిగా వచ్చిన శ్రీ ఘోష్ రాష్ట్రంలోని 28 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు బాగాఉన్నారని అని అన్నారు.

నాయకత్వ సమస్యపై జనతా పార్టీలో గందరగోళం

కండీపూర్, మార్చి 6

నాయకత్వ సమస్యపై జనతా పార్టీలో అప్పుడే గందరగోళం ప్రారంభ మైందని, నాయకుడి పేరను నిర్ణయించగానే ఆ పార్టీ చిచ్చుపై పోకుండని శ్రీ సంజయ్ గాంధీ నిన్న ఇక్కడ ఎన్నికల సభలో మాట్లాడుతూ తెలిపారు.

ఏ విషయంలో కూడా ఒకరి నొకరు అంగీకరించని శక్తులతో జనతా పార్టీ ఏర్పడిందని చెప్పారు.

కేంద్ర పాలిత ప్రాంతమైన కండీపూర్‌లో ఆయన 11 బహిరంగ సభలలో ప్రసంగించారు. పుకార్లను జ్యాపనం జేయటమే జనతా పార్టీ ఏకైక కార్యక్రమమని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులకు తప్పుడు టెలిగ్రామెలు

పాట్నా, మార్చి 6

ఎన్నికల్లో అనుసరించతగిన వ్యూహాన్ని గురించి చర్చించటానికి మార్చి 8 వ తేదీ నాడు ఢిల్లీకి రావలసిందిగా బీహార్‌నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులందరికి సందేశం ఆదేశించబడ్డ కొన్ని వేల తంతులలో వచ్చిన వార్తను బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారాం కేసరి వెల్లడించారు

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని భంగం చేసేందుకు త్రప్పుడు ప్రతిపక్షాలు ప్రచారం చేసిన కట్టు కథ మాత్రమేనని ఆయన అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎంత నిరాశలోపడి వున్నాయో దీన్ని బట్టి తెలుస్తున్నదని చెప్పారు.

ఢిల్లీకి రావలసిందిగా కోరుతూ కాంగ్రెస్ అభ్యర్థులందరికి తప్పుడు టెలిగ్రామెలు పంపబడ్డాయని చెప్పారు.

బీహార్‌నుండి 35 వేల మంది క్రియాశీల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరినట్లు బీహార్ ప్రజాస్వామ్య కాంగ్రెస్ కార్యదర్శి చేసిన ప్రకటన వాస్తవ విరుద్ధమైందని, ఎందుచేతనంటే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 34 వేల మంది క్రియాశీలకార్యకర్తలు వున్నారని అన్నారు.

ప్రజాస్వామ్యంపట్ల గౌరవ భావంలేని ప్రతిపక్షాలు : శ్రీ చవన్ విమర్శ

అహ్మద్‌నగర్, మార్చి 6

ప్రజాస్వామ్యాన్ని ఎవరు నడుపుతారు? ఏ ఉద్దేశంతో నడుపుతారన్నదే రోకసభ ఎన్నికల్లో ప్రధాన సమస్య అని వేడికడ్డ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ వై. బి. చవన్ అన్నారు

ప్రజాస్వామ్యంపై ఎప్పుడూ గౌరవం చూపని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెసుమీద పుట్టముద్దవాని ఒక గోబెలుగా ఏర్పడ్డాయని అన్నారు.

ఎన్నికైన ప్రతినిధులను పదవీచ్యుతులనేనామా చేయించడానికి ఈ శక్తులు ప్రయత్నించాయని అన్నారు.

శ్రీమతి గాంధీకి ప్రజాస్వామికం పై విశ్వాసం వుండటంచేతనే ఒక సంవత్సరం ముందుగానే ఎన్నికలు నిర్వహించుటకు ప్రకటించడం జరిగిందని అన్నారు.

అత్యవసర పరిస్థితిని గురించి వ్యస్తవించి దేశం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎదుర్కొనడానికి కేవలం కాంగ్రెసుకంగా తీసుకొన్న తర్కయిది అని తెలిపారు.

స్థిరమైన నాయకత్వాన్ని ఏర్పాటుచేసిన శ్రీమతి గాంధీని ఇంతకుముందు ప్రతిపక్ష నాయకులు కొనియాడడాన్ని ఆయన ప్రజలకు గుర్తుచేశారు.

శ్రీమతి ముకుల్ బెనర్జి ప్రసంగం

ప్రధాని శ్రీమతి గాంధీకి ప్రజలపైనా, ప్రజాస్వామ్యంపైనా విశ్వాసమున్నదనడానికి నిదర్శనం నిర్ణయించిన కాలంకన్నా 15 నెలల ముందుగానే ఎన్నికలు జరపడమేనని అఖిలభారత మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ముకుల్ బెనర్జి వేడికడ్డ అన్నారు.

మహిళాకాంగ్రెస్ కార్యకర్తల సభలో ఆమె ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీని నియంత అని ఆరోపించడం అవివేకమని, అందులో ఏమాత్రం సత్యం లేదని అన్నారు.

ఇటుంబ నియంత్రణ అక్కర్లేని జనరంజక పాలనను అందించారని, ప్రభుత్వం ఎప్పుడూ కోరలేదని, ఈ విషయంలో జనసంఘ్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని ఆమె అన్నారు.

సౌలాంకి వెల్లడి

అహమ్మదాబాదు, మార్చి 5

కాంగ్రెస్ ఒక్కటే దేశాన్ని పటిష్ట పరచం చేసి, ఆర్థిక పురోగతిని సాధించగలదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవ సింగ్ సోలాంకి అన్నారు.

నిన్న కైరా జిల్లాలో పెట్‌లాడ్, ఆనందల్లో జరిగిన ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగిస్తూ జనతా పార్టీ వివిధ పార్టీల మిశ్రమమని ఆ పార్టీ నాయకులు వెలిబుచ్చే భిన్నాభిప్రాయాల దృష్ట్యా ఎన్నికలు అయిన వెంటనే పార్టీ విచ్ఛిన్నం అవుతుందని అన్నారు.

నిరంకుశత్వం మీద విశ్వాసం వున్న జనతా జనతాపార్టీలో చేరారని, అత్యవసర పరిస్థితి సడలించిన పిదప వారు హింసా తర్కయిత్నం ప్రోత్సహించడం ప్రారంభించారని, ఓటర్లలో భయోత్పాతాన్ని సృష్టిస్తూ, అరాకతుంది కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు జరిపారని ఆయన అన్నారు.

ఎన్నికల్లో హింసాయుత తర్కయత్నం, పట్టు విడిపడ్డతర్కయత్నం పొందుతున్న శక్తులకు ప్రజలు సరైన సమాధానం చెప్పాలని ఆయన కోరారు.

హితేంద్రదేశాయి పత్రికా గోష్ఠి

గుజరాత్‌లో ఎన్నికల ప్రచారం ఊపు అందుకొన్నదని, సమాజంలోని వివిధవర్గాలు ముక్తాంగా హరిజన, ఆదివాసి, మధ్యతరగతి వర్గాలు కాంగ్రెసుకు తోడ్పాటు ఇవ్వడంతో కాంగ్రెసుకు అనుకూలవాతావరణం ఏర్పడిందని కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ హితేంద్రదేశాయి వేడికడ్డ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

కామ పోటీచేస్తున్న గ్రామీణ నియోజకవర్గంలో తన ప్రధాన ప్రత్యర్థి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ నీలమోదికి మెజారిటీ కొంత అనుకూలంగా ఉత్సాహం కనబడినా, ఇప్పుడు ఆ వాతావరణం తొంగిపోవడంతో జనతా పార్టీ కార్యకర్తలు అన్ని ఆశలు కోల్పోయి నిరాశతో హింసాతర్కయత్నం దిగుతున్నారని తెలిపారు

ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ఒక్కటే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలదన్న విశ్వాసం ప్రజల్లో తనకు కన్పించిందని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికై రాష్ట్రమంతటా కాంగ్రెస్ కార్యకర్తలు బ్రహ్మాండంగా కృషిచేస్తున్నారన్న సమాచారం తనకు అందిందని తెలిపారు.

జనతా - ప్రజాస్వామ్యం - జనసంఘ్

(సి ఎన్ ఎస్)

న్యూఢిల్లీ, మార్చి 6

విభిన్న రాజకీయపార్టీల కలగూరగంప జనతాపార్టీ జాతీయ ప్రత్యామ్నాయం ఏర్పరచేందుకు ఇవన్నీ ఒకటయ్యాయని "ప్రజల ప్రజాతంత్ర హక్కులు, జీవన విధానాన్ని పరిరక్షించేందుకు" జనతా పార్టీ ఏర్పడినట్లు దాని ఎన్నికల ప్రణాళిక చెపుతోంది. "ఇది కేవలం కొన్నిపార్టీల పొత్తుకాదనీ, నూతన జాతీయపార్టీ అనీ తెలుపుతోంది దీనికి సిండికేట్, భారతీయ లోక్‌దళ్ జనసంఘ్ పోటీలిస్తు పార్టీ. మరికొంతమంది వ్యక్తులు "దృఢంగా కట్టుబడిఉన్నారనీ" పేర్కొంటోంది

కాని ఈ పార్టీ అస్తిత్వంలోకిరాలేదు ఎన్నికల తర్వాత ఆ పరిణామ క్రమం జరగగలదని హామీ యిస్తోంది అందుకే జనతా అభ్యర్థులు అత్యధికంగా వి ఎన్. డి చిహ్నంతో పోటీ చేస్తున్నారు. అక్కడికక్కడ సిండికేట్ చిహ్నంపై కూడా పోటీ చేస్తున్నారు.

ఏమైనా యిది పూర్తి విరుద్ధం కాదు దీపికున్న రక రకాల సేన్ దోస్తుల మనక మోరార్జీల మాజీ స్వతంత్రపార్టీ గణతంత్ర పరిషత్ వృద్ధి ప్రముఖులున్నారు. వాస్తవానికి జనతాపార్టీ ఒక అతుకుల బొంత పటిష్టమైన పార్టీ కాదు 1971 నాటి మిరాదారుల "మహత్తర కూటమి" కొత్త మూసుగులో ఇలా ప్రదర్శన నివ్వతింది.

ఎలా చేసి జనతాపార్టీ ప్రజాతంత్ర హక్కుల రక్షణకు హామీ యిస్తోంది. అందుకే ఈ ఎన్నికల్లో "ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా?" అన్నది కీలక సమస్యగా ముందుకు తెచ్చింది. కాని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని చెప్పుకుని ఈ రక్షణ తెచ్చిన? వీళ్ళలో అత్యధికులు ప్రజాతంత్ర హక్కుల్ని కాలరాసి ఎంతో కాలం మనలేదు.

బోనస్ కోత పై మొసలి కన్నీళ్ళు

బోనస్ కోత, నిర్బంధ డిపాజిట్ రూపంలో కార్మికులకు అన్యాయం జరిగిందని జనతాపార్టీ తరోజా మాట్లాడుతోంది ఆ నిర్బంధ డిపాజిట్ కనిపెట్టింది ప్రస్తుత జనతా అధ్యక్షుడు మొరార్జీదేశాయ్ కాదా? 1948 లో బొంబాయి లెక్స్‌టైల్ కార్మికులు నాలుగున్నర నెలలు బోనస్ పోరాడినట్లయితే దాన్ని రద్దు రూపేణా కాక ప్రభుత్వ బాండ్‌లుగా ఇవ్వాలని హామీ జారీ చేసింది మొరార్జీయే.

నిర్బంధ డిపాజిట్ సృష్టికర్త మొరార్జీ

జూన్ 1963 లో కేంద్ర ఆర్థిక మంత్రిగా వున్న మొరార్జీదేశాయ్ గ్రామీణ ప్రజలపై నిర్బంధ డిపాజిట్ దుర్దారు. దానికి వివరణగా ఏడాదిగా ఆగస్టు 20 న బొంబాయి ఇండ్ అనుకుంది.

1963 సెప్టెంబర్ 13 న లోక్ లాలి క్యాబినెట్ పార్లమెంటుకు యీ బిల్లు తీసుకొచ్చారు. నిర్బంధ డిపాజిట్ రద్దుకోసం డిమాండ్ చేశారు. నిర్బంధడిపాజిట్ పథకం పోయింది. కామరాజ్ పథకం రావడంతో మొరార్జీ పోయారు.

ఇక ప్రజల ప్రజాతంత్ర హక్కుల అంటారా? కంయత్న మహారాష్ట్ర ఉద్యమకారులను కార్మిక తంపదానికి మొరార్జీ స్వయాన ఉత్తర్వు లిచ్చారు. బొంబాయి పోరుల్లో రక్తం కాలవలే అయింది ఒకే ఒక్కరోజున నగరం వీధుల్లో 43 మంది ఉద్యమకారులు నేల కొరిగారు. మొత్తం వందమంది ప్రాణాలు వదిలారు. ప్రజాతంత్ర హక్కుల రక్షణ అంటే ఇదేనా?

మరో గాంధేయ హంతకుడు

మరో గాంధేయ జనతా ప్రముఖుణ్ణి చూడాం. ఆ పార్టీ పట్నపు బెంగాల్ శాఖ అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్లసేన్ 1959 లో ఆయన రాష్ట్ర ఆహార మంత్రి అన్నం పెట్టాలని కోరుతూ పేదలు వీధుల్లో ప్రదర్శనచేశారు ఆ పాపానికి ఒకేఒక రోజున ఆగస్టు 31న 80 మందిని కాల్చి తంపేసారు సేన్

1965 లో శ్రీ సేన్ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మిస్టర్ అహీంద్ర కోపం, శిరోమణి కోసం పదర్శన జరిపిన పేదలను నడిపించిన కాల్చింది పర్చిపెట్టిన కళ్ళ జాగాడుసేన్. కొన్నాగర్ నవదీప్ కిష్ణనగర్‌లో ఒకేరోజు 12 మంది పోలీసు బుల్లెట్లకు బలి అయ్యారు.

ఆ సమయంలోనే జనతా ఓటుహక్కు అనేది లేకుండా చేయాలని సేన్ బాహాటంగా చెప్పాడు పాత్ నియంత అయాద్‌ఖాన్ అరుగుదాడాల్లో "మౌలిక ప్రజాస్వామ్యం" రావాలని కోరాడు పిలేన ప్రజాతంత్ర హక్కులనూ, జీవితాన్ని రక్షించేది

మొరార్జీ సేన్ లిద్దరూ ఇప్పుడు జనతా జెండా కింద ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు "మొరార్జీ మూవ్ గుజరాత్"లో సేన్ ఆమాలాగ్ (పశ్చిమ బెంగాల్)లో నిలిచారు.

దాడి దార్లు రక్షకులా

ఆర్. ఎస్. ఎస్. జనసంఘ్ దాడి దార్లు ముఖాలు ప్రజాతంత్ర హక్కుల రక్షణకు హామీ యిస్తాయా? జయప్రకాష్ సంపూర్ణ విప్లవం" ప్రధాన పాత్ర వహించింది వీరే తెలిసే అల్లు తదితరుల ప్రజలప్పగించిన బాధ్యతలను నిర్వహించకుండా మోసగాలు నక్కలుగా ప్రయోగం చేసింది వీరు కాదూ? బీహార్ రోమూ, ఇతర చోట్లా హింసాకాండ, నిరాహారం హత్యలూ, దాడులూ జరిపింది ఆర్. యస్. యస్. వారు కాకపోతే ఇంకెవరు? ఇవన్నీ ప్రజాస్వామ్య రక్షణ కర్యలా? జనతా జాతీయలో వీరంతా వరసగా ప్రత్యక్షమయ్యారు.

పీలూమోదీలాంటి స్వతంత్ర పార్టీ ప్రముఖులు జనతా జాతీయలో వున్నారు. అనేక వ్యాపార సంస్థలతో సంబంధాలు కలవీరు, అమెరికనులకు బాలాకాలంగా మిత్రులు. "నేను నీ బి ఎ. ఎలాంటివి" అన్న బ్యాడ్జీ పెట్టుకుని తయాన పార్లమెంటులో అడుగుపెట్టినది ప్రజలకిచ్చిన మరిచిపోలేదు. ఇప్పుడు నీకు గుజరాత్ లోని గోధ్రాలుండి పోటీ చేస్తున్నారు. స్వతంత్ర ప్రముఖుడు శ్రీ హెచ్ ఎం. పటేల్ కూడా ఇదే రాష్ట్రంనుండి పోటీ చేస్తున్నారు. ఆయన నియోజకవర్గం సబర్మతి.

కామ పోటీచేస్తున్న గ్రామీణ నియోజకవర్గంలో తన ప్రధాన ప్రత్యర్థి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ నీలమోదికి మెజారిటీ కొంత అనుకూలంగా ఉత్సాహం కనబడినా, ఇప్పుడు ఆ వాతావరణం తొంగిపోవడంతో జనతా పార్టీ కార్యకర్తలు అన్ని ఆశలు కోల్పోయి నిరాశతో హింసాతర్కయత్నం దిగుతున్నారని తెలిపారు

ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ఒక్కటే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలదన్న విశ్వాసం ప్రజల్లో తనకు కన్పించిందని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికై రాష్ట్రమంతటా కాంగ్రెస్ కార్యకర్తలు బ్రహ్మాండంగా కృషిచేస్తున్నారన్న సమాచారం తనకు అందిందని తెలిపారు.

అస్సాం

అస్సాం జనతా జాతీయలో అస్సాం పేర్పాటు ఉద్యమం - "పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ" నాయకుడు దులాల్ తండ్రి బాదలాకు స్థానం దొరికింది అస్సాంలో నిండికేట్, జనసంఘ్‌కు చూపాం లేదు కాబట్టి అస్సాం జనతా జాతీయ ప్రధానంగా పోరాడుపార్టీ అభ్యర్థులు జాతీయే ఇందుకు అత్యధికులు జర్మిపెర్సాం డెక్ అనుయాయులు

కర్నాటక

ప్రముఖ జనసంఘ నాయకుడు జగన్నాథరావు జోషి ధార్వార్‌నార్త్ నుండి పోటీ చేస్తుండగా, శ్రీ ఎ. ఎస్. రేను సీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకంగా రాజీనామా చేసిన మాజీ జడ్జి శ్రీ కె. ఎస్. హెగ్డే (బెంగుళూరు దక్షిణ, జనతా టికెట్పై పోటీ చేస్తున్నారు.

మహారాష్ట్ర

మహారాష్ట్రి జనతా జాతీయలో ఇద్దరు జనసంఘ్ వారున్నారు. వారు సుప్రీంకోర్టు అడ్వోకేట్ బిమ్‌జిత్ మాలిని (బొంబాయి వాయువ్య), సుబ్రహ్మణ్యస్వామి బొంబాయి తూర్పు) ఇందులో మొదటివారు దేశం నుండి పారిపోయి అమెరికాలో రాజకీయ శరణ్యం కోరినవారు. ఇక రెండవ వారు పార్లమెంటునుండి బహిష్కరింపబడిన ప్రసిద్ధుడు. తయాన ఆర్. యస్. యస్. సభ్యుడు.

ఒరిస్సా

ఒరిస్సా జనతా జాతీయలో ఒక మాజీ రాజా వున్నారు. తయాన అనంత నారాయణ్ సింగ్ దేవ్. స్వతంత్ర, ఉత్కళ కాంగ్రెస్ ప్రముఖులలో ఆయన మంత్రి. జనకాంగ్రెసు, స్వతంత్ర మిశ్రమ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పార్టీపరాయింపు ప్రసిద్ధుడు శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్ ఇప్పుడు జనతా టికెట్‌పై దియోఘర్ నుండి పోటీలోకి దిగగా పోటీ విజయవంతమయ్యే పరిస్థితి - కేంద్రపారా నుండి పోటీచేస్తున్నారు.

పంజాబ్

పంజాబ్ జనతా జాతీయలో ఇరువురు జనసంఘ

మార్చి 22 నాటికి మొత్తం ఎన్నికల ఫలితాల ప్రకటన

వెనువెంటనే కొత్తలోక్‌సభ ఏర్పాటు

నోటిఫికేషన్ : స్వామినాథన్ ప్రకటన

జైపూర్, మార్చి 5

మార్చి 22 నాటికి మొత్తం లోక్‌సభ స్థానాల ప్రకటనలు పూర్తయి అదే రోజు లేదా మరునటి రోజున కొత్త లోక్‌సభ ఏర్పాటు నోటిఫికేషన్ జారీ అవుతుందని నేడు యిక్కడ పత్రికల వారితో ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ అన్నారు.

ఇంతవరకూ 12 రాష్ట్రాలకు సంబంధించి అక్కడ పోలింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర అధికారులతో చర్చించిన శ్రీ స్వామినాథన్ ఏర్పాట్లు సంతృప్తికరంగా వున్నాయని, పోలింగ్ శాంతియుతంగా జరుగుతుందని అన్నారు.

భరత్‌పూర్‌లో షెడ్యూలు కులాల కీలక పాత్ర

భరత్‌పూర్, మార్చి 5

మాజీ కేంద్ర పౌరవిమానయాన మంత్రి శ్రీ రాజబహదూర్ పోటీ చేస్తున్న భరత్‌పూర్ నియోజకవర్గంలో లక్షకు పైగావున్న షెడ్యూలు కులాల ఓటర్లు తమ అభ్యర్థిని ఎన్నుకోవడంలో కీలక పాత్ర వహించనున్నారు. ఆయన జనతాపార్టీ అభ్యర్థి శ్రీ రాంకిషన్‌ను ఎదుర్కొంటున్నారు.

ఇక్కడ ఇండిపెండెంటు అభ్యర్థి పోటీ చేస్తున్నప్పటికీ ప్రధానంగా నిరిద్దరి మధ్యనే ముఖాముఖి పోటీ జరగనున్నది.

గతంలో ఈ ఓటర్లు కాంగ్రెసుకు అండగా వున్నారు. అయితే ఈ సారి వారు కాంగ్రెసును తొడ్పాటిస్తారా లేదా అన్నది కీలకాంశం.

షెడ్యూలు కులాలు వారితో కాటు గా దాదాపు 25 వేల మంది షెడ్యూలు జాతులకు చెందిన వారు కూడా వున్నారు. ఈ ఓటర్లు తమ అభ్యర్థులతరఫున ఉభయ పక్షాల తీవ్రంగా కృషి చేస్తున్నాయి.

20 అంశాల కార్యక్రమంవల్ల, ఈ వర్గాలకు ఎక్కువ ప్రయోజనం కొరవడాయని అందువల్ల వారు కాంగ్రెసుకే ఓటు వేస్తారని కాంగ్రెసు ప్రచారకులు భావిస్తున్నారు.

మరో వైపు జగజీవన్‌రాం కాంగ్రెసు నుండి నిష్క్రమించడం వల్ల, వారి ఓట్లన్నీ ప్రతిపక్షానికి అనుకూలమైన జనతా పార్టీవారు భావిస్తున్నారు.

ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఉభయ పక్షాల ప్రధాన నాయకులూ రోజు, గ్రామాలలోను దిన్నసభలను నిర్వహిస్తున్నారు.

పట్టణ ప్రాంతాలలో అత్యవసర పరిస్థితి పరిణామాలపై ప్రజలలో ఆందోళన అయితే గ్రామాలలో ఆర్థికాభివృద్ధిపై ప్రధానంగా చర్చలు కేంద్రీకరించబడుతున్నాయి. ఘటనలనివియం. తన కార్యక్రమం అంశాలలో జరిగిన నిర్వహణలపైకి కూడా చర్చలు జరుగుతున్నాయి.

గాంధీ రక్తపు మరకల చెరపజూస్తున్న వాజ్‌పాయి

పార్లమెంటు సభ్యుల బృందం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5

జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి "గాంధేయ సోషలిజాన్ని ప్రవచించడంద్వారా మహాత్మా గాంధీ రక్తపు మరకలను చెరిపి వేయటానికి ప్రయత్నిస్తున్నారని, ఆర్. యస్. యస్. నుండే అయన పార్టీ ఉద్భవించిందని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల బృందం మొకటి పేర్కొంది.

కరడు గట్టిన మతతత్వంతో మహాత్మా గాంధీ హత్యకు పాల్పడింది ఆర్.ఎస్.ఎస్. మాత్రమేనని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

అయితే యిప్పుడు, రాజకీయ అవసరాల బాదంతోను, విలువలను వక్రీకరించడం ద్వారా మహాత్మాగాంధీ రక్తపు మరకలను తెరిపివేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారని వారు పెర్కొన్నారు.

మరో వైపు శ్రీ జగజీవన్‌రామ్ మతతత్వ, ఫాసిస్టు శక్తులైన ఆర్. యస్.యస్ అవసంఘాలతో పొత్తు పెట్టుకొని 'శాస్త్రీయ సోషలిజం' గురించి మాట్లాడుతున్నారని వారు అన్నారు.

కర్నాటకలో కాంగ్రెసుకు మరికొన్ని రాజీనామాలు

బెంగుళూరు, మార్చి 5

కర్నాటక మాజీ మంత్రులు ముగ్గురు శ్రీయుతులు అన్నారావు గుణముఖి, బి. వీరప్పదాను పిట్టి, శ్రీమతి గ్రేస్ అంకర్ లు ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరినట్లు కాషి పార్టీ యూనిట్ కార్యదర్శి శ్రీ కడిలాల్ మంజునాథ్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

శ్రీ టి శివప్ప (మాజీ ఎం. ఎల్. ఎ.) కూడా తమ పార్టీలో చేరారని అయన అన్నారు.

సైనికుల సమాచారం ఇచ్చేందుకు వియత్నాం సుముఖత

హనోయి, మార్చి 5

యుద్ధంలో జాడ తెలియని అమెరికా సైనికుల సమాచారం, మరణించిన వారి అవశేషాలను అందజేయగలమని వియత్నాం ప్రకటించింది.

వియత్నాం కోర్కెను అనుసరించి కార్టర్ ప్రభుత్వం మన్హట్టన్ ప్రణాళికపై విచారణ నిమిత్తం వారి మంచిని పాటుపడేయ్యకూడదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వెల్లడి

మూడింటి రెండు వంతుల మెజారిటీకై జనతా పార్టీ కృషి

శ్రీ వాజ్‌పాయ్ ప్రకటన

ఢిల్లీ, మార్చి 5

42 వ సవరణ ద్వారా విస్మరించ బడిన రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని పునరుద్ధరించేందుకు ఏలాగా లోక్ సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ సంపాదించేందుకు ప్రస్తుతం జనతా పార్టీ ప్రయత్నిస్తోందని జనతా పార్టీ నాయకులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ నిన్న యిక్కడ చెప్పారు.

ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ - జనతా పార్టీలో ప్రధాన మంత్రి పదవికి అర్హతలేని వారు కొందరున్నారని ఎన్నికల అనంతరం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ పార్లమెంటరీ విధాగం తన నాయకుని ఎన్నుకొంటుందని శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

జనతాపార్టీ రాజకీయ పార్టీల మధ్య సుదీర్ఘ చర్చల అనంతరం పార్టీ ఏర్పడిందని నిన్న ఇండోర్‌లో మరో సభలో మాట్లాడుతూ శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

1971 ఎన్నికలలో జనతా అభ్యర్థులు పోటీ చేయడంలో పార్టీ అవిశ్రాంత ప్రచారం ప్రారంభమయింది. గుజరాత్‌లో జనతా పంట ఏర్పాటుకై మరో అడుగు ముందుకు వేసింది. ప్రస్తుతం మిగిలి పార్టీల నాయకులు 19 నెలల జైళ్ళలో జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం జనతాపార్టీ ఏర్పడింది అని అయన చెప్పారు.

జనతాపార్టీకి ఎన్నికలలో అద్భుతంగా మెజారిటీ వస్తుందని అయన చెప్పారు. సుప్రీంకోర్టు యాకర్ కోర్టుల ద్వారాలు మూసి వేసినందువల్ల న్యాయానికై జనతా పార్టీ ప్రస్తుతం ప్రజలముందు కొచ్చిందన్నారు.

ఎన్నికల సమయంలో వివిధ వర్గాలకు ప్రకటనలు [illegible] తీరిన మ ప్రకటించడం "ప్రజలకు వంచనాచిహ్నం" మినహా మరేమీ కాదన్నారు.

అబ్బాసీ వివర్మ

ఆర్. యస్. ఎస్. జనసంఘం నాయకుల్లో జనతాపార్టీ వుందని ప్రధాని శ్రీమతి గాంధీ చేసిన ఆరోపణ ప్రతిపక్షాల కార్యకర్తలలో గందరగోళానికి పుట్టించడమే అదేం దని జనతాపార్టీనాయకులు శ్రీ ఆర్. కె. అద్వాని నిన్న కోటకోడ్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ విమర్శించారు.

ఎన్నికలవల్లనాని జనతా పార్టీ బాగ స్వామ్య పార్టీఅని లాంటి ప్రాముఖ్యంగా విలీనంకాగలదని అయన పునరుద్ఘాటించారు.

శేషాలో ప్రతిపక్ష ముఖ్యులతో జనతా పార్టీ సాధ్యతను సమర్థించుకొంటూ ప్రజాస్వామ్య పునరుద్ధరణలకు అని ప్రతిపక్ష పార్టీల ఇక్యత అవసరం వుందన్నారు.

జనతా ప్రజాస్వామ్య కాంగ్రెసు ఒక్కటే

జనతాపార్టీ - ప్రజాస్వామ్య కాంగ్రెసులు ఒకటిగానే వున్నాయని జనతా ముందు కూడా అలాగే వుంటాయని జనతాపార్టీ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ నిన్న కరీంనగర్‌లో చెప్పారు

మార్క్సిస్టుపార్టీలో జనతాపార్టీ విలీనము ప్రస్తావిస్తూ ఇది మంచి పరిణామమని తమ పార్టీ అధికారంలోకి వస్తే పరిశ్రమల జాతీయీకరణ అమలుకు అవి తోడ్పడుతుందని అయన చెప్పారు.

ఎన్నికల స్వేచ్ఛగా స్వతంత్రంగా జరుగుతున్న జాబితాలను అయన వ్యక్తం చేస్తూ కొన్ని అవకతవకలు జరిగే అవకాశాన్ని త్రోసిపుచ్చలేమన్నారు.

పళనిలో ఉధృతంగా ఎన్నికల ప్రచారం

పళని, మార్చి 5

తమిళనాడులో కేంద్ర అర్థిక మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం పోటీ చేస్తున్న పళని నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం పూర్వ పరిధుంది

శ్రీ సుబ్రహ్మణ్యం జనతాపార్టీ అభ్యర్థి శ్రీ కె. స్వామినాథన్ మపడుర్కొంటున్నారు 7 38 000 మంది ఓటర్లున్న పళని పార్లమెంటరీ నియోజక వర్గంలో 6 అసెంబ్లీ నియోజకవర్గాలలోని రెండు, మూడు నియోజక వర్గాలలో స్వామినాథన్‌కు కొంత పట్టుకలదని వున్నట్లు తెలుస్తున్నది.

తమిళనాడు రాజకీయాలలో అత్యంత ప్రముఖుడయిన కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నియోజకవర్గంలో వున్నందువల్ల అభ్యర్థుల మధ్య వున్న రెండు వర్గాలవారు గరిష్ట స్థాయిలో కాయక క్రుతులా ప్రచారం చేస్తూ కృషి చేస్తున్నాయి.

పార్టీ పతాకాలు, చిహ్నాలు, నాయకుల చిత్రాలు గోడలపై ఎక్కడ బడితే అక్కడ అగుపిస్తున్నాయి. వాహనాలలో ఎన్నికల వినాదాలు చేసుకుంటూ ఆ ప్రాంత మంతా ప్రచారం చేస్తున్నాయి.

ఈ నియోజకవర్గంలో ఇండిపెండెంటుగా శ్రీ లింగస్వామి గౌండర్ పోటీ చేస్తున్నాడు. అయినా అయన ప్రచారం అంత ఎక్కువగా అగుపించడం లేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం పోటీ చేస్తున్న నియోజకవర్గం వెనుకబడిన, కరువు పీడిత ప్రాంతం. తమిళ భవిష్యత్తులో మంచినీటి పథకాలను పెరుగు పరచడానికి కృషి చేస్తానని అయన వాగ్దానాలు చేస్తున్నాడు.

శ్రీ కె. స్వామినాథన్ కూడా ముమ్మర ప్రచారంచేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా దాడి చేస్తున్నారు.

అభ్యర్థుల వెంట అనువాదకులు

కొత్తకోట, మార్చి 5

కులూపురం జిల్లాలోని మండి, పాలంపూర్ నియోజక వర్గాలలో రోకళ్ళ ఎన్నికలలో పోటీ చేస్తున్న నలుగురు అభ్యర్థులు ముగ్గురు అభ్యర్థుల వెంట అనువాదకులు వుంటున్నారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచార సభలలో తమ ఉపన్యాసాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పేందుకు అనువాదకులు వున్నారు.

మండికి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న శ్రీ ఇ. జగదీశ్ మహేశ్వర్ నియోజకర్తాలకు రాష్ట్రానికి చెందిన వారు కనక కేరళలో నివసిస్తున్నారు. అయితే అయన మలయాళంలో అరకొరగా ప్రసంగించడ లేదు. అయిన పోటీ అభ్యర్థి బి. యం హుసేన్ కేరళకు చెందిన వారు కనుక మలయాళంలో సరిగా ప్రసంగించ లేరు.

పాలంపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న శ్రీ జి. యం. జనక్‌రాజ్, ఇదే యిబ్బందిని ఎదుర్కొంటున్నారు.

యూత్ కాంగ్రెస్ రాజీనామాలపై ప్రకటన

విజయవాడ, మార్చి 5

యువజన కాంగ్రెసుకు, కాంగ్రెసుకు 500మందిరాజీనామాలు ప్రకటించారని, వారికి కాంగ్రెసుతోగాని, యువజన కాంగ్రెసుతో గాని సంబంధంలేదని పట్టణ యూత్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కె. అన్వారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

11 వ పారిశ్రామిక దేశంగా భారత్

కెనడా విదేశాంగ మంత్రి కార్యదర్శి వెల్లడి

అట్టావా, మార్చి 5

కెనడాకు చెందిన అత్యధికులు యిప్పుడు భారతదేశం, ప్రపంచంలో 11 వ పారిశ్రామిక దేశంగాను, కొన్ని రంగాలలో స్వావలంబన సాధించిన ప్రపంచ నాయకురాలిగా పరిగణిస్తున్నారని కెనడా విదేశాంగ మంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి ఫెర్నాండ్ లెబ్‌లాంక్ నిన్న యిక్కడ వెల్లడించారు.

భారత హైకమిషనర్ శ్రీ ఉమాశంకర్ బాజ్‌పాయికు యిచ్చిన విందులో మాట్లాడుతూ గత సంవత్సరంలో భారత్ ఆర్థిక అభివృద్ధిని సాధించిందని, ప్రపంచంలో ఒక పెద్ద ఆర్థికశక్తిగా రూపొందడానికి కృషి చేస్తున్నదని అయన అన్నాడు.

ఈ అభివృద్ధి సాధనలో కెనడా తోడ్పడ్డా అని కాంక్షిస్తున్నదని అయన పేర్కొన్నాడు.

ఉభయదేశాలమధ్యగల సన్నిహిత మైత్రి పెంపొందుతుందని అయన అన్నారు.

భారత హైకమిషనర్ మాట్లాడుతూ 1973 లో ప్రధాని శ్రీమతి గాంధీ అట్టావాలో పర్యటించిన అనంతరం భారత్ కెనడాపరంగా పెంపొందాయని పేర్కొన్నారు.

అధికారాన్ని దీర్ఘకాలం అంటిపెట్టుకొని నెహ్రూ కుటుంబ చరిత్రకు మచ్చతేవద్దు

విజయలక్ష్మి పండిట్ పత్రికా గోష్ఠి

బొంబాయి, మార్చి 5

దీర్ఘకాలంగా ఒకరు అధికారంలో కొనసాగుతూ దేశానికి నెహ్రూ కుటుంబం చేసిన సేవలను వారి మంచిని పాడుచెయ్యకూడదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పేర్కొన్నారు.

బొంబాయిలో జనతాపార్టీ ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించేందుకు వచ్చిన సందర్భంగా ఏర్పాటైన పత్రికా గోష్ఠిలో పై విధంగా అన్నారు

"దీర్ఘకాలం కొనసాగకుండా మరికొంత మందికి అవకాశం యివ్వడం మంచిదని, ఉన్నతమైందని నేను నమ్ముతాను" అని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నారు.

"దేశప్రజలు అదే కోరితే పరిస్థితి ఎలా వుంటుంది" అన్న ప్రశ్నకు జవాబిస్తూ "అస్పష్టమే వేరే విషయం" అన్నారు. ఆ విధంగా దేశ ప్రజలు చెప్పాలి.

ప్రస్తుతం దేశం ముందున్న సమస్య, కొంతమంది చేతుల్లోనే అధికారం కొనసాగడమా లేక ఆ అధికారాన్ని వేరే కొంత మందికి ఇవ్వడమా అన్నదేనని అమె అన్నారు.

స్వాతంత్ర్యానంతరం అనేకరంగాల్లో అభివృద్ధి జరగలేదా అన్న ప్రశ్నకు అమె అంగీకరిస్తూ, ఎత్తుకుండా పదిని చేసిన వాటిపైనే ఒక వ్యక్తినైనా, దేశ పరిస్థితిని గాని చూడటం అంగీకరించలేమన్నారు.

అత్యవసర పరిస్థితి 19 నెలల కొనసాగడం పౌరహక్కులు మౌలిక హక్కులూ నిరాకరించబడినందునే అవి తిరిగి ఈ పరిస్థితి కూడా జరగటానికి దారితీసి పనిచేస్తాయి అని అయన అన్నారు.

డి. సి. సి. ఉపాధ్యక్షుని కాంగ్రెస్ సభ్యత్వం రద్దు

తుమకూరు, మార్చి 5

ఒరిస్సాలోని, బోలాంగిర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మణ్‌కర్పరిని కాంగ్రెసుపార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి రద్దుచేసినట్లు పి.సి.సి. అధ్యక్షులు శ్రీ దింకర్ మజీ తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు గాను తొలగించినట్లు తెలిపారు.

శ్రీతెలా నిన్న ఈ విషయం తెలిపారు.

కాంగ్రెస్‌కు రాజీనామాలు

న్యూఢిల్లీ, మార్చి 5

రాజ్యసభ సభ్యులు శ్రీ శివదయాళ్‌సింగ్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.

ప్రజాస్వామ్య కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయం వెల్లడించారు.

పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీయుతులు కంటూర్ చ్రవర్తి అంబిక్, రామ్‌పరిక్, ఇంకా చోళేలాల్, పాండే, శ్రీమతి సుశీలా కాంగ్రెస్‌పాన్ కూడా ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు.

వెంకటాపురంలో అభివృద్ధి పథకాలు

వెంకటాపురం, మార్చి 2

కృష్ణాజిల్లా వెంకటాపురంలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గానికి జారీచే 37 పాడిగేదెలను, 200 గొర్రెలను, 4 ఎద్దులను కొనుగోలు చేసి మంజూరు చేయగా వెంకటాపురం గ్రామస్థులు పాడి గేదెలను కొని పాడి పరిశ్రమకు దోహదం చేస్తున్నారు.

ప్రస్తుతం ఈ గ్రామం నుండి రోజుకు 110 నుండి 120 లీటర్ల పాలు పాల ఫ్యాక్టరీకి వెళ్ళుతున్నాయి. 40 లీటర్ల పాలను పెండర్లకు అమ్ముతున్నారు.

వచ్చే నీసారో రోజుకు 300 లీటర్ల పాలను పాల ఫ్యాక్టరీకి పంపారు ఈ విషయమును పెద్దపల్లి ఆఫీసరు డా॥ జి. సంపత్కుమార్ పత్రికా విలేకరులకు గ్రామ సర్పంచ్ శ్రీ తుంబి గోపాలరెడ్డి వివరించారు.

వెంకటాపురం కాలేజి వార్షికోత్సవం

వెంకటాపురం మార్చి 3

నూగూర్ జాలూకా వెంకటాపురం జూనియర్ కాలేజి వార్షికోత్సవం ఇటీవల జరిగింది.

వి. డి. వో శ్రీ శంకరలింగం సభకు ప్రారంభించారు. కాలేజి మండలి సభ్యులు శ్రీ పాయం మీనయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. సుబ్బారావు ప్రసంగించారు.

అంత క్రితం రోజు కాలేజి కమిటి కార్యదర్శి శ్రీ దింతలచెరువు రామారావు అధ్యక్షతన శ్రీ దూపాటి సంపత్‌కుమార్ అష్టావధానం చేశారు. సభలో శ్రీ దూపాటిని ఉచిత రీతిని సన్మానించారు

విద్యార్థులచే ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించ జరిగింది.

శ్రీ లక్ష్మణరావుకు పిహెచ్. డి.

వాల్తేర్, మార్చి 5

"ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు — ఉత్పత్తి" అనే అంశంపై పరిశ్రమ రూపొందించిన శ్రీ పడవల్ల లక్ష్మణరావుకు పిహెచ్. డి. డిగ్రీ ఇవ్వడానికి ఆంధ్ర యూనివర్సిటీ నిర్ణయించింది.

తిరుపతి నియోజకవర్గ పరిస్థితి

తిరుపతి, మార్చి 5

1952 సార్వత్రిక ఎన్నికల నుండి 1971 వరకుతిరుపతి పార్లమెంటు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థులే వరుసగా గెల్చారు.

ప్రస్తుతం తిరుపతి రిజర్వుడు నియోజక వర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా తుంబూరు దొరస్వామయ్య, జనతాపార్టీ అభ్యర్థిగా అల్లం కృష్ణయ్య పోటీచేస్తున్నారు.

ఈ నియోజక వర్గంలో 6.92,170 మంది ఓటర్లున్నారు.

1971 లో కూడా శ్రీ దొరస్వామయ్య ఈ నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా గెలిచాడు.

తిరుపతి నియోజక వర్గంలో అత్యధిక ఓటర్లు రెడ్లు. వీళ్ళుగా పరిగా పరివారా కానందువల్ల వారికి ప్రజా ప్రత్యం ఎక్కువ అవకాశాలు పెరిగింది. అధిక ధరలు ఈ అసంతృప్తిని మరింత ఉధృతం చేస్తున్నవి.

చక్కెర ఫ్యాక్టరీకి శంకుస్థాపన

కడప, మార్చి 6

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇటీవల కడపజిల్లాచెన్నూరులోని కో.ఆపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ శ్రీ పి. ఎల్. నంజిరెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణం రికార్డు టైములో ముగిసిందని. జిల్లాలో మరో రెండు ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశాలున్నాయని తెలిపారు.

కోఆపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ రామమూర్తిరెడ్డి మొదట ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

బద్వేలులో జూనియర్ కాలేజీకి నూతన భవనం

బద్వేలు, మార్చి 5

కడపజిల్లా,బద్వేలు జూనియర్ కాలేజి డిగ్రీకాలేజీ నూతన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

పట్టు విద్యా సంవత్సరం నుంచి కాలేజికి టీచింగ్ గ్రాంటు మంజూరు చేయబడుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. భవనం నిర్మించిన కాలేజి కమిటీని అయన అభినందించారు.

జనతా అభ్యర్థులకు తోడ్పాటుసమస్య లేదు

మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి వెల్లడి

బొంబాయి, మార్చి 6

మహారాష్ట్రలో జనతా అభ్యర్థు లెవ్వరికి ఇంకరతతోమని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి స్పష్టం చేసింది.

ఈ విషయంపై నిన్న "ప్రెస్సు ఆఫ్ ఇండియా"లో వచ్చిన వార్తను ఖండించింది. నిజానికి కామ్రేడ్ శ్రీమతి అహల్యా రంగనేకర్ (మార్క్సిస్టు) మరి శ్రీమతి మృణాల్‌గోరే (సోషలిస్టు) మరిగా అంతరత రాదని కామ్రేడ్ నిర్ణయించినట్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ కాంతిలాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఆవత్రిక ప్రచురించిన వార్త పూర్తిగా అవాస్తవమని చెప్పాడు.

అభ్యర్థులకు వరుసగా తోడ్పాటు విషయంలో అఖిల భారత ముస్లిం లీగ్‌తో మినహా తమకే పార్టీతోనూ అవగాహన లేదన్నాడు.

"జనతాపార్టీని ఓడించండి, ప్రగతిశీల, ప్రజాతంత్ర అభ్యర్థులను ఎన్నుకోండి" అన్నదే తమపార్టీ స్పష్టమైన పైపరి అని శ్రీ కాంతిలాల్ వివరించాడు. పై అధికాన్ని దృష్టిలో వుంచుకుని, తమ ప్రాంతంలో అభ్యర్థులకు తోడ్పాటు ఇవ్వడం - ఇవ్వక పోవడ మనేది స్వయంగా నిర్ణయించు కోవాలని పార్టీ జిల్లా కమిటీలకు తెలిపామని అన్నాడు.

ఈ విషయంపై రాష్ట్ర కమ్యూనిస్టు సమితి త్వరలో ఒక ప్రకటన చేయగలదని శ్రీ కాంతిలాల్ వెల్లడించాడు.

పనిభారం తగ్గింపుకై విజ్ఞప్తి

చీరాల, మార్చి 5

ఫ్యాక్టరీలో మగ కార్మికుల సంఖ్య క్రమేణా తగ్గింది పని భారం పెంచారని కార్మికులతో సంప్రదించి ఈ సమస్యను పరిష్కరించడానికి యాజమాన్యం ముందుకు రావాలనిఆంధ్రప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. పరిధిలో వర్కర్స్ యూనియన్ చీరాల శాఖ విజ్ఞప్తి చేసింది. ఇటీవల జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో పై మేరకు తీర్మానాన్ని ఆమోదించారు.

సమావేశానికి శ్రీ దొక్కా చిన వెంకయ్య అధ్యక్షత వహించారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ కొనిగల అప్రమోం మాట్లాడుతూ కొలగించిన 324 మంది కార్మికులను తిరిగి పనిలో పెట్టుకోవలసిందిగా యూనియన్ ఛేదిత విజ్ఞప్తిని తరచు యాజమాన్యం తిరస్కరించిందని, ఈ విషయంపై నిర్ణయించడానికి ఇప్పుడు సమావేశం ఏర్పాటు చేయబడిందని తెలిపారు.

అనంతరం శ్రీ ఇక్కయ్య ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆమోదించారు.

శెర్పర్ వర్కర్లుగా ఉన్న ఏడుగురు శ్రీ కార్మికులకు మరొక పీఆమలో పని చూపించాలని, రెండుపీఆను పూర్తయ్యాయన్నపాటికే వారిని తొలగించడం న్యాయంకాదని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

ఫిబ్రవరి 11 వ తేదీన ఒక పూట అందరు కార్మికులకు తెలపు జిల్లా పీఆకలో కార్మికులకు ఇవ్వకపోవడం సమర్థనీయం కాదని, వారికి కూడా ఆ పూట పని చేసినందుకు వేతనం మంజూరు చేయాలని కోరుతూ మరో తీర్మానాన్ని ఆమోదించారు.

పి.డబ్ల్యు.డి. సిబ్బంది వార్షిక సభ

తిరుపతి, మార్చి 5

చిత్తూరు జిల్లా పి డబ్ల్యు. డి వర్కు వర్కర్లకి ఉద్యోగుల రెండవ వార్షిక మహాసభ ఇటీవల యిక్కడ జరిగింది.

ఐ. ఎన్. టి. యు. సి రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ జి. నంజిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల వేతనాల సమస్య విపరీతమైన వ్యత్యాసం వున్నదనా దీనిని తొలగించాలని అయన అన్నారు.

ఐ ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణం మాట్లాడుతూ, జాతీయ వేతన విధానాన్ని అమలు జరపవలసిన అవసరం వున్నదన్నారు. అలాగే జాతీయ దరల విధానాన్ని కూడా అమలు జరపాలన్నారు.

వర్కు వర్కర్లుగా పనిచేసే అన్ని శాఖ గనీల కార్మికులకు రెగ్యులర్ కార్మికులుగా చేయాలని, ఎస్. యం ఆర్. ఎర్పాటిని పూర్తిగా ఎత్తివేయాలని మహాసభ తీర్మానించింది.

పాక్‌లో సైన్యాలకు తాఖీదు

ఎన్నికలలో ఘర్షణల నివారణకు సిద్ధంగా వుండాలని ఉత్తర్వు: దౌత్యవర్గాల రక్షణకు ఇస్లామాబాద్‌కు సైన్యాల రాపంపు

ఇస్లామాబాద్, మార్చి 5

పక్షి సోమవారం ఎన్నికలు జరిగే సందర్భంగా ఒకవేళ హింసాకాండ చెలరేగినట్లయితే పరిస్థితి పుంజుకుని పాకిస్తాన్‌లో సైన్యానికి తాఖీదు యివ్వబడిందని పైనిక వర్గాలు తెలియ చేశాయి.

ఇది ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవడం జరిగిందని యీ వర్గాలు తెలిపాయి.

దౌత్య వర్గాలకు పూర్తి రక్షణ యివ్వేందుకు నేడు ఇస్లామాబాద్‌కు సైనికులను తరలించారు

ఎనిమిది రోజుల ఎన్నికల ప్రచారం కాలంలో రాజధానిలో ఎటువంటి గలాటా జరగలేదు.

రావల్పిండిలోమాత్రం కొన్ని ఘర్షణలు జరిగాయి.

ఎన్నికల హింసా కాండలో దేశంలో 25 మంది చనిపోయారు. శనివారం నిన్న జరిగిన ఘర్షణలలో కనీసం ఆరుగురు గాయపడ్డారు.

ఎన్నికల రంగం

పాక్‌లో సోమవారం జనరల్ ఎన్నికలు జరుగనున్న సందర్భంగా ఎన్నికల ప్రచార కార్యక్రమం ఈ రోజు అర్ధరాత్రితో ముగిసిందని పాక్ రేడియో తెలిపింది.

నాలుగు ప్రావిన్సియల్ అసెంబ్లీ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ఆపివేశారు. ఈ నాలుగు స్థానాలకు మార్చి 10 లోపల ఎన్నికలు జరుగుతాయి.

పాకిస్థాన్ పీపుల్సు పార్టీ (పి. పి. పి) పోటీ లేకుండా 20 నేషనల్ అసెంబ్లీ స్థానాలు యిచ్చుటకే గెలుచుకుంది.

భుట్టో తండ్రి, సింధ్, బెలూచిస్థాన్ అసెంబ్లీలకు చెందిన 460 స్థానాలలో 16 స్థానాలలో పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ పోటీ లేకుండా గెలుచుకుంటుంది.

పాకిస్థాన్ పార్టీ చేసిన తప్పులను విచారించి నరిదిద్దగలమని 9 పార్టీలు కలిసి జరగగల ప్రతిపక్ష పార్టీ చెప్పుకొంటోంది.

లింగమూర్తి ఆస్పత్రి వార్షికోత్సవం

విదదవోలు, మార్చి 5

విదదవోలులో దాసి. వి. ఎల్ యస్. రాజు గారిచే నడుపబడుతున్న లింగమూర్తి ఆసుపత్రి 33 వ వార్షికోత్సవం దాసి యం. వీరరాఘవరెడ్డి అధ్యక్షతన జరిగింది. సభకు దాసి టి.వి. కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు.

కాలేజీ వార్షికోత్సవం

ఈ నెల 1 వ తేదీన విదదవోలు గవర్నమెంట్ జూనియర్ కాలేజి 8 వ వార్షికోత్సవం శ్రీ కొత్తపల్లి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. సభికులకు శ్రీ కె.వి. సుబ్బారాయుడు స్వాగతం చెప్పారు.

డిగ్రీకాలేజీ ఆటల దినోత్సవం

విదదవోలు ఎస్. వి ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కాలేజి ఆటల దినోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ యస్. వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. సభలో శ్రీ డి. వీరభద్రరావు, జయన్సు క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. అచ్యుత రామారావు ఉపన్యసించారు. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు శ్రీ అచ్యుత రామారావు అందచేశారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

ఉగాది సందర్భంగా ఖాదీపై ప్రత్యేక రిబేటు

గుంటూరు, మార్చి 5

తెలుగు సంవత్సరాది సందర్భంగా గుంటూరుజిల్లా ఖాదీ గ్

గృహనిర్మాణ పరిశోధనలో సంపన్న వర్ధమాన దేశాలమధ్య సహకారం

ఢిల్లీ అంతర్జాతీయ సదస్సు సూచన

న్యూఢిల్లీ, మార్చి 5

గృహనిర్మాణ పరిశోధనకు వీలున్న అంశాలను గుర్తించడానికి అభివృద్ధిచెందిన వర్ధమాన దేశాల మధ్య సంయుక్త కార్యక్రమాలు పాటుపడి ప్రోత్సహించాలని భవన నిర్మాణ పరిశోధన, వర్ధమాన దేశాలలో దాని సమస్యలపై అంతర్జాతీయ సదస్సు సిఫార్సు చేసింది.

నాలుగు రోజులపాటు జరిగిన ఈసదస్సు మొన్న సాయంత్రం యిక్కడ ముగిసింది.

వ్యవసాయిక, పారిశ్రామిక, గృహ అవసరాలు వృధాగాకుండా వాటిని భవన నిర్మాణ సామగ్రిగా సద్వినియోగం చేసుకోడానికిగాను అంతర్జాతీయ భవన నిర్మాణ పరిశోధన, అధ్యయన సమితి వర్కింగ్ కమిషన్లను ఏర్పాటు చేయాలని కూడా సిఫార్సు చేసింది. ఒక వర్ధమాన దేశంలో ఒక ప్రాంతీయ కేంద్రాన్ని కూడా నెలకొల్పాలని సిఫార్సు చేసింది

- బురద, జాటిఆకు, వెదురు, కలపలాంటి స్థానికంగా లభ్యమయ్యే సామాగ్రిని వినియోగించడంలో పరిశోధనలు జరిపి, అవి ఎక్కువ కాలం మన్నికవుండే విషయంపై తీవ్రంగా అధ్యయనం చేయాలని సదస్సు సిఫార్సు చేసింది.

భవన నిర్మాణ సామగ్రి ఉత్పత్తికిగాను అనేక వనరులు ఏమేరకు దక్షిణ అమెరికాలో లభిస్తాయన్న విషయంపై సమగ్ర సర్వేలు జరపాలనికూడా సిఫార్సు చేసింది

గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ యస్. జె కామత్ ముగింపు ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ భవన్ నిర్మాణానికి అవసరమయిన, కొరతగా వున్నటువంటి వనరులను గరిష్ఠస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరమెంతైనా వుందని నొక్కి చెప్పారు

స్థానికంగా లభ్యమయ్యే సామగ్రిని, కార్మిక శక్తి ఎక్కువగా అవసరమున్న భవన నిర్మాణ పద్ధతులను వినియోగించడాన్ని పెంపొందించడానికి సరియైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరముందని ఆయన అన్నారు

ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త ప్రకటన

మాడ్రిడ్ మార్చి 4

యూరప్ భద్రతపై 1975 హెల్సింకీ ఒప్పందాన్ని అన్ని దేశాలూ అచ్చంగా అమలు చేయాలని పశ్చిమ యూరప్‌లోకల్లా పెద్ద పార్టీలైన ఫ్రెంచి, ఇటలియన్, స్పానిష్ కమ్యూనిస్టుపార్టీలు పిలుపిచ్చాయి.

పార్టీ నాయకులు జార్జి మార్చిఆయిస్ (ఫ్రాన్స్) బాంటియాగో కారిల్లో (స్పెయిన్, ఎన్రికో బెర్లింగర్ (ఇటలీ) విన్న ఇక్కడ సంయుక్త ప్రకటన చేశారు సమిష్టి వ్యక్తిగత స్వేచ్ఛలకు హామీకల్పించే నవ సమాజ నిర్మాణానికి కృతనిశ్చయంతో కృషి చేస్తామని వారు ఏకగ్రీవం చేశారు.

ప్రజాస్వామ్య కాంగ్రెస్ సభపై జనతాపార్టీ కార్యకర్తల దాడి

పాట్నా మార్చి 5

తెత్తేయ ప్రాంతంలో ప్రజాస్వామ్య కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పజార్ రహ్మాన్ ఎన్నికల సభను జనతా పార్టీ వారు భగ్నం చేశారని ఇక్కడికి అందిన వార్తలు తెలుపాయి

గురువారం సాయంత్రం జరిగిన సభలో వక్తలపుండి మైజును లాగివేశారు.

సోషలిస్టు కాపు సత్యుడు అజిజుల్ హక్ ప్రసంగించడానికి లేవగా జనతా పార్టీవారు గట్టిగా అరిచారు అక్కడ కుమ్ములాట జరిగింది మైకు లాగివేశారు

జనతా పార్టీ కార్యకర్తలను శ్రీ రహ్మాన్ తీవ్రంగా ఖండించారు

వారు తమను వ్యతిరేకించడం విచారకరమన్నారు. కాంగ్రెసును ఓడించడం మన ప్రధాన లక్ష్యం. దీనికై అందరం ఏకం కావాలి అన్నారు

జనతా పార్టీతో ఒప్పందం మేరకు తెత్తేయ నియోజకవర్గాన్ని ప్రజాస్వామ్య కాంగ్రెసుకు కేటాయించారు. ఆ స్థానంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే (కాంగ్రెసు) తో సహా ఐదుగురు అభ్యర్థులను శ్రీ రహ్మాన్ ఎదుర్కొంటున్నారు.

అంతకు ముందురోజు బుధవారం అదే మైదానంలో కమ్యూనిస్టుపార్టీ బ్రహ్మాండమైన బహిరంగసభ జరిపింది. ప్రజాస్వామ్య అభ్యర్థికి పూర్తి తోడ్పాటునిస్తూ కమ్యూనిస్టు నాయకులు శ్రీ బిర్మల్ శర్మ, శ్రీ నారాయణ సింగ్ ప్రసంగించారు.

పరిహద్దు ఓటర్లకు అరుదైన అవకాశం

తిరువనంతపురం, మార్చి 5

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా సరిహద్దులోని 19 గ్రామాల ఓటర్లకు అరుదైన అవకాశం వచ్చింది వారు ఒరిస్సాలోని కోరాపుట్ (పెద్యూ తెలు) నియోజకవర్గంలో గానీ ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం నియోజకవర్గంలోగానీ ఓటు చేయవచ్చు.

ఈ గ్రామాలు ఎవరికి చెందినవన్న విషయంలో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సాల మధ్య వివాదం అనివార్యంగా మిగిలిపోయింది 1956 లో తలెత్తిన ఈ వివాదం 1968 నుండి సుప్రీంకోర్టులో ఉంది.

రెండు నియోజక వర్గాలలో పోలింగ్ 16 వ తేదీన జరుగుతుంది.

"ఇంపైన మాటలు – సొంపైన పాటలు"

అన్నా (ఒరిస్సా), మార్చి 5

ఓటర్లను మాటలుచెప్పి ఒప్పించడమేకాదు పాటలు అందునా నవరస సంభరితమైన జానపద గీతాలను ఆలపిస్తూ అలరిస్తున్నారు భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ ద్యుతికృష్ణ పాండా.

శ్రీ పాండా ఒరిస్సాలోని అస్కా పార్లమెంటరీ నియోజకవర్గం నుండి తిరిగి పోటీ చేస్తున్నారు గత ఎన్నికలలో శ్రీ పాండా యీ నియోజకవర్గం నుండే ఎన్నికయ్యారు.

శ్రీ పాండాకు మొదట నుండి రాజకీయాలతోపాటు రంగస్థల అనుభవం దాలా వున్నది. అందుకే ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగిస్తూ మధ్య మధ్య జానపద గీతాలను పాడుతూ ఓటర్ల ప్రశంసలు పొందుతున్నారు శ్రీ పాండపై ఉత్కళ్ ప్రదేశ్ యూత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామచంద్రమిశ్ర కాంగ్రెసు అనంత నారాయణసింగ్ దేవ్ జనతాపార్టీ ఒరిస్సా మాజీ మంత్రి మరో ఇండిపెండెంటు అభ్యర్థి పోటీ చేస్తున్నారు.

మితవాద శక్తుల ప్రమాదం

శ్రీ చవాన్ హెచ్చరిక

పిలిబిత (యు పి) మార్చి 5

అభివృద్ధి నిరోధక శక్తుల నుండిదేశాన్ని రక్షించేందుకు రానున్న లోక్‌సభ ఎన్నికలలో ఎక్కువ కాంగ్రెసును గెలిపించాలని కేంద్ర విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ విన్న యిక్కడి చెప్పారు.

మితవాద శక్తుల ప్రమాదాన్ని ఎదుర్కొని దేశాన్ని పరైన మార్గంలో నడిపించుకోవాలని ఆయన అన్నారు

దేశాన్ని అరాజకత్వం అస్థిరీకరణశక్తుల నుండి కాపాడేందుకు వీలుగా ప్రజలు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

తివారీ విమర్శ

ఆగ్రా, మార్చి 5

జనతాపార్టీ ఆర్థిక, విదేశాంగ విధానాలను ప్రకటించాలని యు. పి. ముఖ్యమంత్రి శ్రీ యన్ డి. తివారీ సవాల్ చేశారు.

ఇక్కడ ఒక కాంగ్రెసు ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఎనిమిది జనతా పార్టీలూ తమ స్వంత ఎన్నికల ప్రణాళికలను ఏకరువు చేయాలని వాటిలో ఆర్థిక విదేశాంగ విధానాలకు సంబంధించి విరుద్ధ మయిన వ్యాఖ్యానాలు వున్నాయని ఆయన విమర్శించారు.

అరుణ్ మొయిత్రా

ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల అవరోధాలు సృష్టించినా ఎన్నికల ప్రచారోద్యమాన్ని కొనసాగించడ జరిపేందిగా పశ్చిమబెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అరుణ్ మొయిత్రా విన్న కాంగ్రెసు కార్యకర్తలను కోరారు.

కలకత్తా పత్రికల వారితో మాట్లాడుతూ లాలాపూర్‌లో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయంపై దాడితోసహా అనేక హింసాకాండలు జరిగాయని పాటన్నిటినీ ప్రధాన ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని మొయిత్రా చెప్పారు.

ఒంగోలులో బ్రహ్మాండమైన ప్రదర్శన

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యల్లమందారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ

విశాలాంధ్ర విలేకరి,

ఒంగోలు, మార్చి 5

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ గజ్జల యల్లమందారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేడిక్కడి బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది

ప్రదర్శనలో శ్రీ యల్లమందారెడ్డితోపాటు, కమ్యూనిస్టుపార్టీ వర్గాలూ ప్రజాతంత్రశక్తుల ఐక్యత వర్ధిల్లాలి అనే వినాదాలు పెద్దపెట్టున చేశారు

కార్యక్రమం పదవుండి బయలు దేరిన ఈ ప్రదర్శనలు పొగాకు కార్మికులు, అల్యూమినియం కార్మికులు, మురా మున్సిపల్ కార్మికులు, సినిమా ఎంప్లాయీస్, టీపట్ల బ్యాంకు ఉద్యోగులు వ్యవసాయ కార్మికులు ఇతర రైతులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రదర్శన చర్చి, అలూకా ఆఫీసు తూర్పుపాలెం గోపాల్‌నగరి, తంగిళ్ళ కాశిమోడ అడ్డంకి బస్ స్టాండు బండ్లమిట్ట లంబాడీవీధి కోరువీధి టంకూర్ డ్రుండుగా కొండపేటి దేవాలయం వద్దకు చేరింది ప్రదర్శన అగ్రభాగాన బ్యాండ్ వీరంగాలు సాగిందియువకులు అరుణపతాకాలను పూని క్రమబద్ధంగా ముందుకు సాగాయి.

వివిధ సంఘాలవారు తమ తమ సంఘాల బ్యానర్లతో ప్రదర్శనలో పాల్గొన్నారు

కొడవలి సుత్తి వున్నబ్యానర్లను పట్టుకుని అత్యుత్సాహంతో ముందుకు సాగారు దారి పొడవునా ప్రజలు ఎంతో ఉత్సాహంతో తిలకించారు

శ్రీ సోలాంకి సభ విచ్ఛిన్నానికి యత్నం

అహ్మదాబాద్ మార్చి 5

ఆనంద్ బేడ్ జిల్లాలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవసింగ్ సోలాంకి ప్రసంగిస్తున్న ఒక ఎన్నికల సభలో గందరగోళం చేయడానికి కొందరు ప్రయత్నించారు.

శ్రీ సోలాంకి ప్రసంగిస్తుండగా కొందరు రాళ్లు విసిరినట్లు యిక్కడికు అందిన అధికార సమాచారం తెలుపుతోంది.

సమీపంలోవున్న కొన్ని రాళ్లు దెబ్బ తిన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేయలేదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

గియా ఆరోపణ

మెహసానాలో రాజ్‌మహల్ రోడ్డులో వి కాంగ్రెసుపార్టీ ఎన్నికల కార్యాలయంపై కొందరు జనతాపార్టీ మద్దతుదారులు దాడి చేసి కొందరు పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యం చేశారని గుజరాత్ పి సి సి అధ్యక్షుడు శ్రీ కాంతిలాల్ గియా ఆరోపించారు.

ఒక కాంగ్రెసు కార్యకర్తకు గాయాలు తగిలాయని ఆయన చెప్పారు.

మొరార్జీదేశాయ్ బహిరంగసభకు హాజరై తిరిగి వస్తూ, జనతా పార్టీ కార్యకర్తలు కాంగ్రెసు కార్యాలయంపై దాడి చేశారని ఆయన చెప్పారు.

"రాజ్యాంగేతర అధికారాన్ని చెలాయించడం లేదు"

శ్రీ సంజయ్‌గాంధీ

లండన్, మార్చి 5

రాజ్యాంగేతర అధికారాన్ని తాను వినియోగించుకుంటున్నట్లు చేస్తున్న విమర్శలను శ్రీ సంజయ్‌గాంధీ తిరస్కరించారు. తన అయిదు అంశాల కార్యక్రమంపట్ల ప్రజలు ఇష్టతను ప్రదర్శిస్తున్నారంటే అది తన తప్పుకాదని చెప్పారు.

బి.బి.సి. ఢిల్లీ విలేకరికి ఆయనయిచ్చిన ఇంటర్వ్యూను గత రాత్రి ఇక్కడ ప్రారంభించారు. ప్రైవేటు వ్యక్తులకు ఎవరికైనా ఎలాంటి కార్యక్రమాన్ని అయినా ప్రతిపాదించే స్వేచ్ఛవుంది. ఆ కార్యక్రమాన్ని అంగీకరించాలా లేదా అన్న విషయాన్ని ప్రజలే నిర్ణయించుకుంటారని అన్నారు.

రాజకీయాలలో ప్రవేశిస్తున్నట్లు మీరు గిట్టగా భావిస్తున్నారాలని ప్రశ్నించగా పార్లమెంటుకు సంబంధించినంతవరకు ప్రస్తుతానికి రాజకీయాలలో పాల్గొంటున్నానని అన్నారు.

మంత్రిపదవిని చేపట్టే పక్షంలో మైనా వున్నాయా అని ప్రశ్నించగా అది తన ఎంపికపై ఆధారపడిలేదని అన్నారు.

"నేనుప్రధాన మంత్రి కుమారుణ్ణిఅయినందున నా సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావటం బహుశా సంభవమే. అయితే యితర ప్రధాన మంత్రుల కుమారులు కూడా ప్రజలని ఆకర్షించి, రాజకీయాలలో ప్రవేశించటానికి ప్రయత్నించి, విఫలమయ్యారని అన్నారు.

"మీకు లభించినంత అధికార మద్దతు యితరప్రయివేటువ్యక్తులకు లభిస్తుందా అని ప్రశ్నించగా ప్రభుత్వ ప్రచార సాధనాల నుండి నాకు ముందుగా మద్దతు లభించినట్లు నేను భావించడం లేదని అన్నారు.

నా కార్యక్రమం కారణంగానే నా సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ప్రజలు హాజరవడం చూచి ప్రభుత్వ ప్రచార సాధనాలు తనకు ప్రచారాన్ని యిచ్చాయని అన్నారు.

"నా పర్యటనల పంపర్యంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు బేరర్లు మినహా ప్రభుత్వ అధికారు లెవ్వరూ తనకు స్వాగతం చెప్పలేదని అన్నారు

కుటుంబ నియంత్రణ అమలులో కొంత నిర్బంధం జరిగి వుండ వచ్చు. అయితే ప్రచారంలో వున్నంతగా అది జరగలేదన్నారు.

గదాఫీతో కాస్ట్రో చర్చలు

టిపోలి, మార్చి 5

క్యూబా ప్రధాన మంత్రి ఫిడెల్ కాస్ట్రో లిబియా అధ్యక్షుడు గదాఫీతో నిన్న చర్చలు జరిపారు

గదాఫీ ఆహ్వానంపై కాస్ట్రో నాయకత్వాన ఉన్నతాధికారుల ప్రతినిధివర్గం గత శనివారంనాడు ఇక్కడికి వచ్చింది

అంతకుముందు నెహబాలో జరిగిన లిబియా పార్లమెంటు సమావేశంలో కాస్ట్రో ప్రసంగించారు అలీన దేశాల ఐక్యతకు లిబియా చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

ముగింపు సమావేశంలో గదాఫీ మాట్లాడుతూ క్యూబా విప్లవంలో కాస్ట్రో నిర్ణయించిన చారిత్రాత్మక పాత్రను ప్రశంసించారు అంగోలా ప్రజలకు క్యూబాసహాయానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు రెండు దేశాలకు ఉమ్మడి లక్ష్యాలు వున్నాయని అందుచేత క్యూబా ప్రజలతో చేయి కలిపి పోరాడటానికి లిబియా ప్రజలు వెనుకాడరని అన్నారు.

సమావేశంలో లిబియా పీపుల్సు లిబియన్ అరబ్ లీగ్స్ రివల్యూషనరీ కౌన్సిల్ సోషలిస్టు లిబియన్ అరబ్ రిపబ్లిక్‌గా మార్చారు

కమ్యూనిస్టుపార్టీలో పలువురి చేరిక

ఐక్సర్ మార్చి 5

దుమరోక్ ప్రాంతంలో ప్రముఖరాజకీయ నాయకుడు శ్రీ పళపతిశర్మసింగ్ యాదవ్ ఏడుగురు సహచరులతో సహా కమ్యూనిస్టుపార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు

ఆయన ఇంతవరకూ ఇండిపెండెంటుగా ఉన్నారు 1967 లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో ఓడిపోయారు.

ఐక్సర్‌లో కమ్యూనిస్టుపార్టీ విజయానికి కృషి చేయాలని వారంతా నిర్ణయించారు.

రాష్ట్రంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ కార్యక్రమం

హైదరాబాదు, మార్చి 5

ప్రజాస్వామ్య కాంగ్రెస్ చైర్మన్ శ్రీ జగ్‌జీవన్‌రామ్ అరవతేదీ సాయంత్రం బెంగళూరునుండి హైదరాబాదు చేరుకుంటారట్లు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అరవ తేదీ రాత్రి రాష్ట్ర పి. యస్. డి నాయకులతోనూ పోటీచేస్తున్న అభ్యర్థులతోనూ చర్చలు జరుపుతారు.

7వ తేదీ ఉదయం 8 30 గంటలకు పత్రికా విలేకరులతో గోష్ఠి 9 30 గంటలకు యువజన సదస్సులో ప్రసంగం. 10 40కి విమానంలో బయలుదేరి గన్నవరం చేరుకుంటారు. అక్కడినుండి గుంటూరు వెళ్ళి మధ్యాహ్నం ఒంటిగంటకు బహిరంగసభలో ప్రసంగిస్తారు.

2.30కు గుంటూరునుండి బయలుదేరి హైదరాబాదుకు చేరుకుంటారు. సాయంత్రం 5.30కు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అదేరోజు రాత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఢిల్లీ బయలు దేరుతారు.

రాజకీయ అస్పృశ్యత

— అద్వాని

కోడికోడ్, మార్చి 5

ప్రతిపక్షాలకు కొన్ని సైద్ధాంతిక విభేదాలున్నప్పటికీ – పెత్తందారీ తనం, నిరంకుశత్వం, నియంతృత్వాలకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక విధానంపై అవి సమైక్య మయ్యాయని జనసంఘ్ నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వాని అన్నారు.

"రాజకీయ అస్పృశ్యత, విభజనను" ప్రతిపక్షాలు అంతం చేశాయని గత రాత్రి ఇక్కడి సభలో ఆయన చెప్పారు. కుటుంబ నియంత్రణ పేరిట, పేదలు మైనారిటీలను అణచివేతలకు గురి చేశారన్నారు.

పెరిగిపోతున్న ఆహార ధాన్యాల సమస్య

శ్రీ ఎ. కె. దత్ వివరణ

మద్రాసు, మార్చి 5

ఈ ఏడాది జులై నాటికి 2 కోట్ల 20 లక్షల నుండి 2 కోట్ల 30 లక్షల టన్నుల వరకు చేరుకోనున్న ఆహార ధాన్యాలు నాటికి పెరిగిపోతుండటంవల్లభారత ఆహార కార్పొరేషన్ తీవ్ర అంతరాయ చెందుతోందని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. కె. దత్ విన్న యిక్కడ పత్రికల వారికి తెలిపారు.

కార్పొరేషన్‌వద్ద ప్రస్తుతం కోటి 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వున్నాయి. అందులో దాదాపు 50 లక్షల టన్నులు బహిరంగ ప్రదేశాల్లో నిల్వచేయటంవల్ల దెబ్బతిన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేసిన ఆహార ధాన్యాలలో 0 4 శాతం గత రెండు వర్షాకాలాలలో దెబ్బతిన్నాయి. కార్పొరేషన్ కాయకర్తలు కృషిచేస్తున్నప్పటికీ, బహిరంగ ప్రదేశాల్లోనే నిల్వచేయాల్సిన తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. వచ్చే జులైనాటికి 70 నుండి 80 లక్షల టన్నుల వరకు బహిరంగ ప్రదేశాలలోనే నిల్వ చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీలో పలువురి చేరిక

ఐక్సర్ మార్చి 5

దుమరోక్ ప్రాంతంలో ప్రముఖరాజకీయ నాయకుడు శ్రీ పళపతిశర్మసింగ్ యాదవ్ ఏడుగురు సహచరులతో సహా కమ్యూనిస్టుపార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు

ఆయన ఇంతవరకూ ఇండిపెండెంటుగా ఉన్నారు 1967 లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో ఓడిపోయారు.

ఐక్సర్‌లో కమ్యూనిస్టుపార్టీ విజయానికి కృషి చేయాలని వారంతా నిర్ణయించారు.

రాష్ట్రంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ కార్యక్రమం

హైదరాబాదు, మార్చి 5

ప్రజాస్వామ్య కాంగ్రెస్ చైర్మన్ శ్రీ జగ్‌జీవన్‌రామ్ అరవతేదీ సాయంత్రం బెంగళూరునుండి హైదరాబాదు చేరుకుంటారట్లు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అరవ తేదీ రాత్రి రాష్ట్ర పి. యస్. డి నాయకులతోనూ పోటీచేస్తున్న అభ్యర్థులతోనూ చర్చలు జరుపుతారు.

7వ తేదీ ఉదయం 8 30 గంటలకు పత్రికా విలేకరులతో గోష్ఠి 9 30 గంటలకు యువజన సదస్సులో ప్రసంగం. 10 40కి విమానంలో బయలుదేరి గన్నవరం చేరుకుంటారు. అక్కడినుండి గుంటూరు వెళ్ళి మధ్యాహ్నం ఒంటిగంటకు బహిరంగసభలో ప్రసంగిస్తారు.

2.30కు గుంటూరునుండి బయలుదేరి హైదరాబాదుకు చేరుకుంటారు. సాయంత్రం 5.30కు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అదేరోజు రాత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఢిల్లీ బయలు దేరుతారు.

రాజకీయ అస్పృశ్యత

— అద్వాని

కోడికోడ్, మార్చి 5

ప్రతిపక్షాలకు కొన్ని సైద్ధాంతిక విభేదాలున్నప్పటికీ – పెత్తందారీ తనం, నిరంకుశత్వం, నియంతృత్వాలకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక విధానంపై అవి సమైక్య మయ్యాయని జనసంఘ్ నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వాని అన్నారు.

"రాజకీయ అస్పృశ్యత, విభజనను" ప్రతిపక్షాలు అంతం చేశాయని గత రాత్రి ఇక్కడి సభలో ఆయన చెప్పారు. కుటుంబ నియంత్రణ పేరిట, పేదలు మైనారిటీలను అణచివేతలకు గురి చేశారన్నారు.

పెరిగిపోతున్న ఆహార ధాన్యాల సమస్య

శ్రీ ఎ. కె. దత్ వివరణ

మద్రాసు, మార్చి 5

ఈ ఏడాది జులై నాటికి 2 కోట్ల 20 లక్షల నుండి 2 కోట్ల 30 లక్షల టన్నుల వరకు చేరుకోనున్న ఆహార ధాన్యాలు నాటికి పెరిగిపోతుండటంవల్లభారత ఆహార కార్పొరేషన్ తీవ్ర అంతరాయ చెందుతోందని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. కె. దత్ విన్న యిక్కడ పత్రికల వారికి తెలిపారు.

కార్పొరేషన్‌వద్ద ప్రస్తుతం కోటి 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వున్నాయి. అందులో దాదాపు 50 లక్షల టన్నులు బహిరంగ ప్రదేశాల్లో నిల్వచేయటంవల్ల దెబ్బతిన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేసిన ఆహార ధాన్యాలలో 0 4 శాతం గత రెండు వర్షాకాలాలలో దెబ్బతిన్నాయి. కార్పొరేషన్ కాయకర్తలు కృషిచేస్తున్నప్పటికీ, బహిరంగ ప్రదేశాల్లోనే నిల్వచేయాల్సిన తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. వచ్చే జులైనాటికి 70 నుండి 80 లక్షల టన్నుల వరకు బహిరంగ ప్రదేశాలలోనే నిల్వ చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు.

ప్రధాని పర్యటనపట్ల ముఖ్యమంత్రి సంతృప్తి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మార్చి 5

రాష్ట్రంలో కాంగ్రెస్ విజయావకాశాలకై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి నుండి వరుసగా అయిదు రోజుల పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం ఉభయ గోదావరి కృష్ణాజిల్లాలలో నియోజకవర్గాల పర్యటనకు బయలు దేరారు.

ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు సంతృప్తి ప్రకటిస్తున్నారు అయినప్పటికీ మరో వైపు హైదరాబాద్‌లో తప్ప ప్రధాని పర్యటించిన మిగిలిన ప్రాంతములో ప్రజల ఆదరణ గతంలో మాదిరిగా అభిమానలేదని ప్రత్యేకంగా, చిత్తూరు బహిరంగ సభను ప్రస్తావిస్తున్నారు

నగరంలో ఇంతవరకూ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారకులలో నెలకొనివున్న నిరాశ నిస్పృహలతో కొంత తొలగిపోయి, 'గాలి'కి ఎదురు వెళ్ళడానికి పుంజుకోవడాన్ని కలిగించిందని వెల్లడిస్తున్నారు నగరంలో గత పది రోజులలో జరిగిన మూడు పెద్ద బహిరంగ సభలలో (మొరార్జీ, జయప్రకాష్, ఇందిరా గాంధీ) ఏది పెద్దదనే చర్చలు ప్రతి సెంటర్లో రాజకీయ వాదుల్లో కొనసాగుతున్నాయి.

ఏమైనప్పటికీ మరో వైపు రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానవర్గం సీనియర్ మంత్రులు యితర రాష్ట్రాలలో ప్రభుత్వాలు ప్రకటించే రాయితీలను, మినహాయింపులను హేళనచేస్తూ అసలు రైతాంగం మొదలు పుర్యోగులవరకూ పునయోగ పడే చర్యలు కొన్ని ఈ రాష్ట్రంలో కూడా చేపట్టాలని తీవ్రంగా పట్టిపిస్తున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారవర్గాల ద్వారా ఉత్సవసమయంగా తెలియవస్తోంది

ప్రభుత్వం చేపట్టే ఈ చర్యలను కొద్దిరోజుల్లోనే ప్రకటించనున్నట్లు కూడా వెల్లడవుతోంది.

ఇందులో భాగంగా చిన్నరైతులు మొదలు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తిని వినియోగించే రైతాంగాని కంటరీ ఉపయోగపడే చర్యలు కొన్ని చేపట్టడానికి గల అవకాశాలను పరిశీలించడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి ప్రభుత్వం సూచనలు కూడా జారీచేసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రైతాంగం నుండించిన పంటకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం నిర్ణయించలేకపోయిందని, రైతాంగం నెలకొని వున్న నిరుత్సాహం ఎన్నికల్లో ప్రతిబింబించకుండా దోహదపడగలదనే ఆశాభావంతో ప్రభుత్వం పై చర్యలను చేపట్టనున్నట్లు వెల్లడవుతోంది

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు పుర్యోగులు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో పని చేస్తున్న ఉద్యోగులు తమ సమస్యల్ని పరిష్కరించనట్లయితే మార్చి 10 వ తేదీ నుండి సమ్మెకు పూనుకోనున్నట్లు జారీ చేసిన నోటీసును రద్దుచేయడానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది

ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు సాగించి "సామరస్య పూర్వకంగా" ఏర్పాటాన్ని సాధించాలని, ప్రభుత్వ నిర్ణయం సంతృప్తికరంగా "సంతోషకరంగా" వుందేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని వున్నతాధికారవర్గాలలో తెలియవచ్చింది

వీరితో పునర్వ్యవస్థీకరణ సామాన్య పూర్వకంగా పరిష్కరించబడుతుందని ఉద్యోగులు తెలియజేసినా మిగిలినకొన్నాళ్లు మూడు నాలుగు రోజుల్లో చర్చించి ఒక నిర్ణయానికి రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి.

నియోజక వర్గాలలో ప్రచారనకై ముఖ్యమంత్రి రాజధాని వదిలి అయిదు రోజులపాటు పిలుతున్న సందర్భంగా పుర్యోగ్యక్తులతో మంత్రి శ్రీ దొడ్డాకాశావు వేటి ఉపమంత్రి శ్రీ వెంకట్రావుతో కూడా చర్చలు జరిపారు.

గ్రామీణ ప్రజల జీవన పరిస్థితి మెరుగుకు రు.5 కోట్ల నిధి: స్టేట్ బ్యాంక్ చే

మద్రాసు, మార్చి 5

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, 1976కు సంబంధించిన తన లాభాలనుండి రు 5 కోట్ల నిధిని ఏర్పాటుచేసింది. గ్రామీణ ప్రజల వృత్తులను ఉత్పాదకతను పెంపుచేసి వారి జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఈ నిధి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

దేశ సంక్షేమంపట్ల ప్రజలకు సహాయపడాలన్న బ్యాంకు విధానంలో భాగంగా, పరిశోధన, అభివృద్ధి కృషిని పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని తాము నిర్ణయించినట్లు బ్యాంకు చైర్మన్ శ్రీటి. ఆర్. వరదాచారి సమాచారానికు తెలిపారు.

జాతీయ పరిశోధనాభివృద్ధి కృషికి బ్యాంకు చురుకుగా తోడ్పడాలని బ్యాంకుల కేంద్రబోర్డు ఆదేశించినట్లు ఆయన చెప్పారు

ఎంపిక చేసిన పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించి తోడ్పడటానికి యూనివర్శిటీలు, యితర సంస్థలతో సమన్వయ సంబంధం అభివృద్ధి చేయడమే మా ఉద్దేశమని, అలానే, బ్యాంకుల అభివృద్ధికిరి పాత్ర గురించి తెలియజేసినా మిగిలినకొన్నాళ్లు మూడు నాలుగు రోజుల్లో చర్చించి ఒక నిర్ణయానికి రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి.

నియోజక వర్గాలలో ప్రచారనకై ముఖ్యమంత్రి రాజధాని వదిలి అయిదు రోజులపాటు పిలుతున్న సందర్భంగా పుర్యోగ్యక్తులతో మంత్రి శ్రీ దొడ్డాకాశావు వేటి ఉపమంత్రి శ్రీ వెంకట్రావుతో కూడా చర్చలు జరిపారు.

అచ్యుత మీనన్‌కు అస్వస్థత

తిరువనంతపురం, మార్చి 5

కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుత మీనన్ అనారోగ్యానికి

వివిధ పట్టణాలలో బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనలు

తెనాలి, మార్చి 4

అత్యవసరపరిస్థితిని రద్దు చేయాలని, బోనస్ చెల్లించాలని, నిర్బంధ డిపాజిట్ పథకాన్ని రద్దు చేయాలని, ట్రేడ్ యూనియన్ హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత బ్యాంకి ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఏప్రిల్ 15వ తేదీన తెనాలిలోని బ్యాంకు ఉద్యోగులు జిల్లాలోనూ సంస్థ ఉద్యోగులు ఈనెల 1 వ తేదీన ప్రదర్శన జరిపారు. ప్రదర్శన పట్టణంలోని ప్రధాన వీధులగుండా జరిగింది.

ప్రదర్శన అనంతరం జి. డి. సి. సి. బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయం హాలులో సభ జరిగింది. సభకు శ్రీ హెచ్. ఆర్. అక్కరాజ్ అధ్యక్షత వహించారు. సభలో ప్రధాన అతిథిగా హాజరైన గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తాడేపల్లి సాంబశివరావు, తెనాలి బ్యాంకు ఎంప్లాయీస్ సమన్వయ కమిటి కార్యదర్శి శ్రీ ఆర్. కోటేశ్వరరావు, అధ్యక్షులు శ్రీ వడుకమామిళ్ళ, కోశాధికారి శ్రీ వి. రామకరావు, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ శ్రీరామమూర్తి, జి. డి. సి. సి. బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ చిట్టినేని, స్టేట్ బ్యాంకు సిబ్బంది యూనియన్ స్థానిక బ్రాంచి కార్యదర్శి శ్రీ యం. కోటేశ్వరరావు, సి. అండ్ టి ఎంప్లాయీస్ అర్బన్ వెల్ఫేర్ జోనల్ సెంటరి శ్రీ పోతేశ్వరరావులు ప్రసంగించారు.

చీరాలలో

చీరాలలోని అన్ని బ్యాంకుల ఉద్యోగులు ట్రేడ్ యూనియన్ హక్కుల దినాన్ని పాటించారు. కోర్కెలను తెలియజేసే వ్యక్తీకరణ దరించి డ్యూటీలో పాల్గొన్నారు సాయంత్రము అయిదు గంటలకు పట్టణంలో ప్రదర్శన జరిపారు.

చిలకలూరిపేటలో

చిలకలూరిపేటలో బ్యాంకు ఉద్యోగులు మార్చి 1వ ప్రదర్శన జరిపి ట్రేడ్ యూనియన్ హక్కుల దినాన్ని పాటించారు. ప్రదర్శనలో అంగడిపాలా ఉద్యోగులుకూడా పాల్గొన్నారు. ప్రదర్శన పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగింది.

ప్రదర్శన అనంతరం గాంధీ విగ్రహంలో శ్రీ దేవియర్ అధ్యక్షతన సభ జరిగింది.

నిడదవోలులో

నిడదవోలులో బ్యాంకు ఉద్యోగులు, మునిసిపల్ కార్మికులు, పిల్లిగ్రామ్ ఎంప్లాయీస్, 3, 4 తరగతుల ఉద్యోగులు, శ్రీ బి ఏ వర్క్స్, ఈనెల 1వ తేదీన ప్రదర్శన జరిపారు. ప్రదర్శనను బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ కో ఆర్డినేషన్ కమిటి అధ్యక్షులు శ్రీ వై. సి. రామయ్య, శ్రీ రామకుంద్రరావు, పట్టణ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి శ్రీ టి ఏ. రత్నం నాయకత్వం వహించారు.

అదనంతరం జరిగిన సభలో శ్రీయుతులు రామకుంద్రరావు, టి. ఏ. రత్నంలు ప్రసంగించారు.

అనంతపురంలో

అనంతపురంలో బ్యాంకు ఉద్యోగులు ఈనెల 1వ తేదీన ట్రేడ్ యూనియన్ హక్కుల దినోత్సవాన్ని పాటించారు పట్టణంలోని వివిధ బ్యాంకుల ఉద్యోగులు ప్రదర్శన జరిపారు

రాజమండ్రిలో

రాజమండ్రిలో 3 వందలమంది బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలో ఇనరల్ ఇన్సూరెన్స్, జీవిత బీమా తంతి - తపాలా శాఖల ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. ఉద్యోగులంతా తమ కోర్కెలతో కూడిన వ్యాక్షిలు దరించారు.

ప్రదర్శన అనంతరం విక్రమహాలులో మెలిపోన్స్, 3 వ తరగతి ఉద్యోగులసంఘం డివిజన్ కార్యదర్శి శ్రీ డి. రాములు అధ్యక్షతన సభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ జనరల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ వి. యల్. యన్, కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు [బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యదర్శి] స్వాగతం చెప్పారు.

శ్రీ బి. కె. రామలింగం వందన సమర్పణ చేశారు.

భద్రాచలంలో

భద్రాచలంలో బ్యాంకు ఉద్యోగులు ఈనెల 1 వ తేదీ సాయంత్రం 8.30 గంటలకు ప్రదర్శన జరిపారు. ఊరేగింపులో స్థానిక ట్రేడ్ యూనియన్ నాయకులు, ఐ.ఎన్.టి.యు.సి. వర్కర్స్ యూనియన్, టీచర్స్ యూనియన్, తంతితపాలా ఉద్యోగులు పాల్గొన్నారు. వివిధ బ్యాంకుల వారు తమ బ్యానర్లను ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శన ప్రధాన వీధులగుండా జరిగింది. అనంతరం జిల్లా కలెక్టరుకు మెమొరాండం అందజేశారు. తమ కోర్కెలతో కూడిన వ్యాక్షిలు దరించి ఉద్యోగులు వనులకు హాజరయ్యారు. శ్రీయుతులు సన్యాసిరావు, ఆర్. సాంబశివరావులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

తాడేపల్లిగూడెంలో

పట్టణ బ్యాంకు ఉద్యోగులు మార్చి ఒకటో తేదీన "కార్మిక హక్కుల పరిరక్షణ దినం" జరిపారు.

పట్టణ బ్యాంకుఉద్యోగుల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన ఉద్యోగులు బ్యాంకు ఆఫ్ ఇండియాభవనంనుండి నినాదాలు ఇచ్చుకుంటూ ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన అనంతరం ప్రదర్శకుల మధ్యనే కలిసిన శ్రీ కృష్ణారావు ప్రసంగించారు.

ట్రేడింగ్ కార్పొరేషన్ డిపోలకు ఖాద్యతైలాల తరలింపు

న్యూఢిల్లీ, మార్చి 6

గత జనవరిలో రైల్వేలు 11 వేల టన్నులు దిగుమతి చేసుకున్న ఖాద్యతైలాలను బొంబాయినుండి ఢిల్లీ ప్రాంతం మోడి నగర్, అమృతసర్ లలోని సేల్ ట్రేడింగ్ కార్పొరేషన్ డిపోలకు తరలించాయి.

రేవులనుండి వినియోగ కేంద్రాలకు ఖాద్యతైలాలను రవాణా చేయడానికి కావలసిన అవసరాలను రైల్వేలు వెంటనే తీరుస్తాయని పౌరసరఫరాల మంత్రిత్వశాఖకు, ప్రైవేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ హామీ యివ్వడం జరిగింది.

ఆ నెలలో వివిధ రేవులనుండి 15,628 బ్రాడ్ గేజ్ వ్యాగనులు, 3 627 మీటర్ గేజ్ వ్యాగన్ల ద్వారా ఆహార ధాన్యాలు, ఎరువులను రైల్వేలు రవాణా చేశాయి.

జనవరిలో ప్రతి రోజు సగటున 9 844 వ్యాగన్ల ద్వారా బొగ్గును రవాణా చేశాయి. అదే నెలలో 4 462 వ్యాగన్ల ద్వారా బొగ్గును ఎగుమతి కూడా చేశాయి

రాష్ట్రంలోని జైళ్ళలో ఇంకా 300 మంది రాజకీయ డిటెన్యూలు

శ్రీ జి. సి. కొండయ్య వెల్లడి

వెల్లూరు, మార్చి 4

రాష్ట్రంలోని హైదరాబాద్, నిజామాబాద్, రాజమండ్రి, వరంగల్, కోయంబత్తూరు జైళ్ళలో యింకా 300 మంది రాజకీయ డిటెన్యూలు వున్నారని రాష్ట్ర జనతాపార్టీ నాయకులు శ్రీ జి. సి. కొండయ్య ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

రాజకీయ డిటెన్యూలందరినీ విడుదల చేసినట్లు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, రాష్ట్రమంత్రులు చేస్తున్న ప్రకటనల్లో నిజం లేదని అన్నారు. వెంటనే డిటెన్యూలందరినీ విడుదల చేయాలని ఆయన అన్నారు.

అ - ఆ లు దిద్దాలి - భావి జీవితానికి బాటవేయాలి.

నందిగామ తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల సభలు

నందిగామ, మార్చి 5

జరగబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థులను, ఇతర ప్రజాతంత్రశక్తులను గెలిపించాల్సిన అవసరాన్ని గురించి ఇటీవల నందిగామ తాలూకా కోనాయిపాలెంలో జరిగిన సభలో విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ దారపనేని నాగభూషణరావు కొక్కిలేస్తారు

సభకు శ్రీ మేదరమెట్ల నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభలో రాష్ట్ర యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ స్టాలిన్‌బాబు, కమ్యూనిస్టు అభ్యర్థి విజయానికై యువకులు కృషిసల్పాలని ఉద్బోధించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సూర్యదేవర నాగేశ్వరరావు, శ్రీ జల్లి వీరోజు ప్రభృతులు ప్రసంగించిన పిదప కాకి కృష్ణ దళంచే జుర్రకథ చెప్పబడింది.

25 వ తేదీన జనగపాడులో జరిగిన బహిరంగసభకు శ్రీ పాడువల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు

సభలో శ్రీయుతులు స్టాలిన్‌బాబు, యం. యస్. ఆర్, ఆచారి, పేరయ్య ప్రభృతులు ప్రసంగించారు.

అంతకు ముందు శ్రీ రంగిశెట్టి అప్పయ్య పతాకను వేదికపైకి ఆహ్వానించారు.

సభానంతరం దప్పుఇనృత్యం ప్రదర్శించబడింది.

చెరుకుపాలెంలో సభ

చెరుకుపాలెంలో ఇటీవల జరిగిన బహిరంగసభకు శ్రీ గంగరాజు అక్కినరసింహారెడ్డి అధ్యక్షత వహించారు

సభలో శ్రీ తుడుగుంటి నాగేశ్వరరావు దేశ రాజకీయ పరిస్థితులను వివరించి, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దారపనేని నాగభూషణరావును గెలిపించుకోవాల్సిన అవసరాన్ని కొక్కి చెప్పారు.

శ్రీయుతులు పట్టకొండ నాగేశ్వరరావు, సూర్యదేవర నాగేశ్వరరావు ప్రభృతులుకూడా ప్రసంగించారు.

శ్రీ రామిరెడ్డివక్తలను వేదికపైకిఆహ్వానించారు.

నందిగామ ప్రజానాట్యమండలి గని బాబు దళం పాటలుపాడగా, జూలియర్ దళం జుర్రకథ చెప్పింది.

గంగూరులో బహిరంగసభ

గంగూరు మార్చి 6

విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ దారపనేని నాగభూషణరావు నిజాయితీని కోరుతూ కంకిపాడు జిల్లాకు గంగూరులో మొన్న రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగింది

మహాసభకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మైనేని అక్కన్నస్వామి అధ్యక్షత వహించారు. సమావేశం యొక్క ఉద్దేశాన్ని గురించివివరించి అభ్యర్థి శ్రీ దారపనేని నాగభూషణరావు గాక్కి ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం గురించి వివరించారు.

తదుపరి ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ ఆస్తుల ప్రధాన కార్యదర్శి శ్రీ మహబూబ్ అలీం తన్నసంగారు "భారతదేశంలో ముస్లింలకు ప్రత్యేకమైన సమస్యలున్నాయి. జనసంఘం, ఆర్. యస్ యస్. ఇలా ముస్లింలు యీ దేశం వారు కారని వారు యీ దేశంలో ఉండరాదని, మత కలహాలు రెచ్చగొట్టారు. గాంధీ మహాత్ముని తండ్రి అని చెప్పారు. ముస్లింలు యీ దేశ సౌభాగ్యానికి ప్రగతి పని చేయాలని కోరారు. ముస్లింల యొక్క హక్కులను వారికి రక్షణను భారత కమ్యూనిస్టుపార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో గుర్తించి రక్షణ యిచ్చింది. ముస్లింల ఉర్దూ భాషాభివృద్ధికి, అభివృద్ధికి కృషి చేయుచున్నది. శ్రీదారపనేని నాగభూషణరావు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. వారి గుర్తు కంకి కొడవలి. యీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ముస్లింలను, యితర ప్రజానీకాన్ని అభ్యర్థించారు గంగూరులో అధికంగా ముస్లింలు వున్నారు. శ్రీ అదం ఉర్దూలో వుపన్యసించారు.

గన్నవరం తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కొత్తగడ్డ వెంకట్రాయుడు ఉపన్యసించారు. కృష్ణాజిల్లా వ్యవసాయకార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పెనమకూరి కృష్ణమూర్తి మాట్లాడారు.

శ్రీ దారపనేని నాగభూషణరావు నూజివీడు తాలూకాలో 7000 ఎకరాలు పార్టీకు ఇంకరుసు డి ఫారెస్టు చేయించి వ్యవసాయ కూలీలచే ఆక్రమింపజేసిన ఉద్యమానికి నాయకత్వం వహించారు. కిలో 1.00 కు అమ్మాల్సిన వి. దరలు తగ్గాలని భారత కమ్యూనిస్టుపార్టీ నడిపిన ఉద్యమానికి విజయవాడలో నాయకత్వం వహించారు. వ్యవసాయ కూలీలకు ఇండ్లస్థలాల కొరకు వ్యవసాయ కార్మిక సంఘం కానూరులోని డి. కె. పి పి. వారి ఇంకరు స్థలాన్ని, ఉయ్యూరులోని శ్రీ వల్లభనేని వీరభద్రరావు స్థలమును యిప్పించాలని కోరుతూ పైస్థలమును ఆక్రమించిన ఉద్యమానికి జిల్లా తరపున నాయకత్వం వహించారు ఆనాడు కాంగ్రెసు అభ్యర్థి, జనతాపార్టీ ఎస్సైనాలని ఎందుకు వారు అడుకోలేదని వారిని విమర్శించారు.

జై ఆంధ్ర ఉద్యమం పేరుతో విశాలాంధ్రను చీల్చుటకు సాగిన అభివృద్ధి నిరోధక ఉద్యమానికి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ నాయకత్వం వహించారు రాం అభివృద్ధి నిరోధక ఉద్యమాన్ని వ్యవసాయ కూలీలు ఎదుర్కొన్నారు. ఆనాడు విజయవాడలో జరుగు మిటింగుకు దిని తాలూకా మండలంలో వచ్చుచుండిగా ఉయ్యూరులో వ్యవసాయ కార్మిక స్త్రీలను జనతా పార్టీ నాయకులు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు నాయకత్వమున అవమానించారు జనతా పార్టీ ప్రజాస్వామ్యం కోసం నిలబడుతుందంటే నమ్మేదెవరు అని విమర్శించారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కొరకు నిలబడిన కామ్రేడ్ దారపనేని కంకి - కొడవలి గుర్తు పై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఉపన్యాసాల అనంతరం పోలియట్ ఫిల్మ్" ప్రదర్శించబడింది తొలుత ఇంగూరు వంచాయతీ సర్పంచ్ కుమారుడు పత్రాక్ నాయకులను అహ్వానించారు. జయ జయగీతాలతో సభ ముగిసింది.

కొత్తగూడెం ప్రాంతంలో వాడవాడలా ఇంటింటా ప్రచారం

కొత్తగూడెం మార్చి 5

ఖమ్మం నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నల్లమల గిరి ప్రసాదరావు విజయానికై కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ సభ్యులు సానుభూతిపరులు, కార్మికులు, యువజన విద్యార్థులు, మహిళలు అవిరళకృషి కొనసాగిస్తున్నారు. వాడవాడల ఇంటింటా విస్తృత ప్రచారం ప్రారంభించారు

గొల్లగూడెం, రామవరం, 'ఎ' పవర్ హౌస్ ఇస్టీ బొలు క్యాంపు నెం 2 ఏరియా గాజులరామారం ఇస్టీ, హనుమాన్ ఇస్టీ, బూడిదగడ్డ, యానియన్ అపిసు ఇస్టీ, దుర్గాపూర్, చంద్రకొండ, పాల్వంచ, వేంకటేశ్వర్ స్కూల్ ఏరియా, నాగయ్యగడ్డ, పంజాలగడ్డ, తదితరప్రాంతాలలో ఎన్నికల కార్యాలయాలు యివ్వటికే ప్రారంభమయి నిర్విరామంగా ప్రచారం సాగిస్తున్నారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం కామయ్య, కొత్తగూడెం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ. గురుప్రసాదరావు యీ కార్యాలయాలు ప్రారంభించారు కార్యాలయాలు ప్రారంభించిన ప్రతి ప్రాంతంలో జనరల్‌బాడీలు, సమావేశాలు జరిపారు.

పాల్వంచ, కొత్తగూడెంలో జనరల్ బాడీలు, ఇంద్రగొండ, తిప్పనపల్లిలలో బహిరంగ సభలు యివ్వటికే జరిగాయి. ఈ సభలలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాదరావు, జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జిల్లా సమితి నాయకులు శ్రీ యం. కామయ్య, పట్టణ సమితి కార్యదర్శి శ్రీ ఎ గురుప్రసాదరావు ప్రభృతులు ప్రసంగించారు.

బాణాక్యాంపు 30 : 1 ఏరియా, కూపులైను, మునిఇస్టీ, సిపాయిఇస్టీ, శాంతినగర్, గౌతంపూర్ వెంకటేశ్వర ఇస్టీ పాత కొత్తగూడెం గంగారిపన్ ఇస్టీ, వ్యూన్ ఇస్టీ ఇల్లందు, చుంచుపల్లి తదితర గ్రామాలలో పార్టీ కార్యాలయాలు ప్రారంభించబడుకు కార్యకర్తలు పార్టీ సభ్యులు కృషి చేస్తున్నారు.

పాల్వంచ ఏరియాలో శ్రీ వెంకటి సూర్యనారాయణ, మారి వెంకటరావు తదితరుల నాయకత్వాన ప్రచారం ఉధృతంగా సాగుతూంది. పేరాలాంపట్టం, పుల్లయ్యనూరు, యానంబయలు, పాండురంగాపురం, వాగారం జగన్నాథపురం, సోమలగూడెం, పాయకారి యానంబయలు, గట్టుమల్ల, రేగళ్ళ, పాల్వంచ, బంగారి బిక్కి, అర్లగంది గ్రామాలలో సైకిల్ ర్యాలీల ద్వారా ప్రచారం విస్తృతంగా జరుగుతూంది.

చండ్రగొండ ఏరియాలో తిప్పనపల్లి, రావికంపాడు గానుగపాడు పోతగూడెం, అయ్యన్నపాలెం, సీతారాంపేట, గరిడేపల్లి, పెనగడప తుంగారం, బుర్రాతిగూడెం మద్దుకూరు, దామరచర్ల, అబ్బుగూడెం, కెటర్ల, అన్నపురెడ్డిపల్లి అన్నదేవం, రెబ్బళ్ళ, నంబలం, యీతాలకుంట గ్రామాలలోకూడా సైకిల్‌పై ప్రచారం చేస్తున్నాయి ఈ సైకిల్ దళాలకు శ్రీ మహమ్మద్ సులేమాన్, షేక్ యిమాంసాబు, పేదరమెట్ల రామయ్య, పి. విశ్వనాథంలు నాయకత్వం వహిస్తున్నారు.

మణుగూరు ఏరియాలో ఏపలగడ్డ చిలువరం, నాయకులగూడెం. దేగలమడుగు బంగారి తండా, యిమాంనగర్, జూలూరు పాడు, కాకర్ల, నర్సాపురం, పాపకొల్లు, జడల చింత, వినోభనగర్, ఏపుకూడు, తదితర ప్రాంతాలలో సైకిల్ దళాల కార్యక్రమానికి రేపటినుండి సహాయత్నం అగుచున్నారు

కొత్తగూడెంలో యీరోజు సాయంకాలం వంద సైకిళ్ళతో పట్టణంలో గల అన్ని ఇస్టీలలో, వాడవాడల ప్రచారం మొదలైంది ఈ దళానికి పట్టణ యువజననాయకులు శ్రీ వి. విజయకుమార్, విద్యార్థిసమాఖ్యకార్యకర్త శ్రీ చి. అప్పారావు నాయకత్వం వహించారు.

వాడ వాడల ఎన్నికల కరపత్రాలు వంచబడి, గోడలపై ప్రాంతమంతటా రంగు సాగుతూంది. ప్రతి ఇస్టీలోను, గ్రామంలోను కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపుకై అవిరళ కృషి చేయుచున్నారు

శ్రీ యల్లమందా రెడ్డి విజయానికి పెద్దకొత్తపల్లి కార్యకర్తల ఏరాళాలు

పెద్దకొత్తపల్లి, మార్చి 6

పెద్ద కొత్తపల్లి గ్రామ కమ్యూనిస్టుశాఖ యువజన సమాఖ్య కార్యకర్తలు యిటీవల (గత 28 వ తేదీ) నల్లూరి రామస్వామి అధ్యక్షతన సమావేశమయ్యారు

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు ఎన్నికల పరిస్థితిని వివరించారు తదనంతరం మద్దిపాడు బ్లాకులోని 15 గ్రామాలలో ఎన్నికల కార్యక్రమం విభజన చేసుకున్నారు. ఎన్నికల అభ్యర్థులకై విరాళాల విజ్ఞప్తి చేసిన వెంటనే ఈ క్రింది విధంగా విరాళాలు ప్రకటించారు :

శ్రీయుతులు నల్లూరిరామస్వామిదు500 నల్లూరి గోవిందరావు 500 మన్నెంరామయ్య రు150 మన్నె నుబ్బారావు రు 250 ఇండ్ల మూరి కోటేశ్వరరావు 250 ఇండ్లమూరి వెంకటేశ్వర్లు 150 నాతాని రామయ్య 100, దుడ్డుకూరి తుంగ్రా రెడ్డి 30, నల్లూరి రత్నయ్య 150 నల్లపాటి వీరాస్వామి 100 గోనుగుంట అరుణ100 పోతినేని గోవిందయ్య 50, రూపాయలు మొత్తం విరాళాలు 2330 రూపాయలు.

సాహిత్యంద్వారా భారతదేశపరిజ్ఞానం

భారతీయ సాహిత్యాన్ని అనువదించడం సోవియటులో ఒక సంప్రదాయమే అయింది 18 శతాబ్దం చివరనాటికే ఎందరో రష్యన్ పండితులు భారతీయ సాహిత్యం నుంచి సుందరమైన రచనల్ని రష్యన్‌లోకి తెచ్చేరు ఎ. ట్రెట్రోవ్ ప్రాచీన భగవద్గీతానువాదం 1788 లో ప్రచురణ అయింది కాళిదాసు శాకుంతలం నుంచి కొన్ని భాగాలను వి. కరామ్‌జిన్ అనువదించి 1792లో ప్రకటించారు

వి. జుకోవ్‌స్కీ నలదమయంతి కథను తక్కువగా అనువదించి 1844 లో ప్రకటించారు.

అక్టోబరు విప్లవానంతరం యీ ఆసక్తి మరింత పెరిగింది. గోర్కీ ప్రోత్సాహంతో భారతీయుడి ప్రాచ్య సాహిత్యాన్ని అనువదించి 1918 నుంచి అత్యధిక సంఖ్యా ప్రతులు ప్రచురించడం ప్రారంభం అయింది.

1918 1975 సంవత్సరాల నడుమ మూడుగుమ్మ ఇండియన్ రచయితల 700 గ్రంథాలు సోవియట్‌లోని 30 భాషల్లో మొత్తం 30 మిలియన్ల ప్రతులలో ముద్రింపబడినాయి హెచ్చుగా అనువదింపబడినది రవీంద్రనాథ్ టాగోర్ రచనలు.

ప్రాచీన భారతీయ పౌరాణిక గ్రంథాలైన ఋగ్వేదం (టి. ఎలిజరెంకో), మహాభారతం (వి. స్మిర్నోవ్, ఎ. కల్యాణోవ్‌లు) పంచతంత్రం (ఎ పిస్కిన్) అనువదింపబడినవి నాకా ప్రచురణ సంస్థద్వారా ప్రచురింపబడినవి విశేష మన్నన పొందేయి.

ఒక్కొక్కప్పుడు కొన్ని గ్రంథాలు ప్రజాసామాన్యానికి అందుబాటుగా చౌక ఎక్కువ ప్రతులు వేయడం జరుగుతుంది. పంచతంత్రాన్ని (12వేల ప్రతులు)వేశారు సాహిత్య మజిలీల మాలలో ప్రచురణ సంస్థ దానికి ఇంకో అనువాదం చేయించి 30 వేల ప్రతులు వేసింది. అదే సంస్థ శూద్రకుని మృచ్ఛకటికమును 35 వేల ప్రతులూ, తిరుక్కురల్ 25 వేల ప్రతులూ ముద్రించింది.

భారతీయ గ్రంథాలను ఏ పద్ధతి మీద అనువాదాలకు ఎన్నుకుంటారు?

దేశంలోని పాత, కొత్త ఆకాంక్షలను అశలు అశయాలను వాస్తవంగా చిత్రించే గ్రంథాలను ఎన్నుకొంటారు ఆ విధంగా ఎన్నుకొన్నవే టాగోర్ నవలలు గోరా, ఇంటా బయటాలు ప్రేమ్‌చంద్ యొక్క గోదాన్, రంగభూమి, యశపాల్ ప్రాసిన ఝూటానవల్ దివ్యాలు కిషన్‌చందర్ ప్రాసిన జబ్‌పేక్ జాగే, భవాని భట్టాచార్య ప్రాసిన పెద్దపులిపై సవారు. ముల్క్‌రాజ్ ఆనంద్ ప్రాసిన అకాలీ ఇంకా యెన్నో గ్రంథాలు అవన్నీ అయా కాలంనాటి పైచదువుల్ని చిత్రిస్తూన్నాయి వాటిని వట్టి దేశాన్ని ఎదుర్కొంటుండిన సమస్యల్ని జనం అర్థం చేసుకోగలరు

కబీర్ సూరదాస్ మీర్జాగాలిబ్ టాగూర్ ఇక్బాల్ భారతి వల్లతోల్ నిరాలా సుమిత్రానందన్ పంత్ అమృతాప్రీతమ్‌ల కవితలు

ప్రొ యెం. చెలిషేవ్

నూతన పొందర్యావగాహన విలువల అవగాహనకు కొద్దకాయిని సోవియట్ పాఠకులు ఎదురుచూచు. చారిత్రక ఎరిసరాల మధ్య మానవుని మనోవ్యాపారాలమీద కేంద్రీకరిస్తూ ఆ కవితలు దేశ ప్రాముఖ్యంగల సమస్యల్ని చిత్రిస్తాయి

మానవతావ్యంజకత్వం మరో అత్యుత్కర్షం శరత్చంద్ర, ప్రేమ్‌చంద్, యశపాల్, అమృతలాల్‌నాగర్ గుర్బక్ష్‌సింగ్, కిషన్ చందర్ మోహన్‌రాకేష్, భీష్మసహానీ, అమృతా, తకజి మొదలయిన వారి కథలూ, నవలలూ పొందర్యావ బోధకాత్మకంగా విజయవున్నవి సాధారణ భారతీయ ప్రజల మనోద్వేగాలను యివి చిత్రిస్తున్నాయి. వ్యక్తి ప్రాముఖ్యం యిస్తూ, దేశ జీవితంలో అదికంగా పాల్గొనడంద్వారా సాధించిన అభ్యున్నతిని అవి చూపుతున్నాయి.

భారతీయ సాహిత్యపై విద్యార్థులు దృష్టి పెంచుకొని మేము అనువాదాల్ని ఎన్నికచేస్తాము. హిందీ, ఉర్దూ బెంగాలీ, మరాఠీ గుజరాతీ, పంజాబీ, ఒరియా, అస్సామీ, తమిళ, తెలుగు, కన్నడములు నుంచి సంస్కృత పాలీ భాషల నుండి సవారి అనువాదాలు చేస్తున్నాము.

ఆ రచయితకు తన దేశంలోనేవున్న ప్రాచుర్యం, భారతీయ విమర్శకుల అభిప్రాయాలు సమాలోచనకు తీసుకుంటాం యువ రచయితల్ని అనువదించేటప్పుడు. 1976లో 'ఆధునిక భారతీయ కథలు' పేరున హిందీ, ఉర్దూ బెంగాలీ, పంజాబి, మరాఠీ, గుజరాతీ, ఒరియా, తమిళ్, మలయాళం, తెలుగు, కన్నడ, ఇంగ్లీషుల నుంచి కథలు ఏరి ప్రచురించాం. వాటిలో కిషన్ చందర్ వి యస్. అందేకర్, ప్రేమ్‌చంద్ మిత్ర ముల్క్‌రాజ్ ఆనంద్; అమృత్‌రాయ్ యు మహంతి గోపీచంద్, ఎస్ శెట్టి క్కాటిల్ కథలు వున్నాయి.

ప్రచురణ సంస్థ ఇటీవల రాజేంద్ర సింగ్ బేడి కథాసంపుటి ప్రచురించింది. వీరీబర్ కథల సంపుటి వచ్చింది. తుయిన్ వి దేశ భాషల్లోని గ్రంథాలను అనువదించి ప్రచురించడంలో సోవియట్ యూనియన్‌దే అగ్రస్థానం. గత ఏభై సంవత్సరాలలో సోవియట్ ప్రచురణాలయాలు మొత్తం 101 దేశాల గ్రంథాలను ప్రచురించాయి. వీటి మూల గ్రంథాల రచయితల్లో సోషలిస్టుదేశాలకు చెందినవారు 1,200 మంది ప్రెంచి రచయితలు 522 మంది అమెరికా రచయితలు 325 మంది. బ్రిటిష్ రచయితలు తక్కువ 316 మంది, ఇజిప్టు రచయితలు 132 మంది ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల రచయితలు దాదాపు 500 మంది వున్నారు విదేశాల్లో (దాదాపు 50) ఎలా సోవియట్ రచయితల గ్రంథాలు 2 500 వరకు వెలువడుతున్నాయి.

రేడియో

మంగళవారం . మార్చి 8
శక 1898 . . ఫాల్గుణ 17

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, 6.55 కరీంనగర్‌జిల్లా సమాచార లేఖ: 7.30 చిత్రమీమ 8 30 శాంతా సుబ్రహ్మణ్యం గానం: 9.00 ప్రసారసమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలకు: 12 05 ప్రాథమిక పాఠశాలకు 12 20 హిందీ పాఠం: 1.00 చిత్రమీమ: 2.10 ఉన్నత పాఠశాలకు: 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 శాంతా సుబ్రహ్మణ్యం గానం: 6 10 సంధ్య సౌభగం: 8 00 నాటకం: 9 30 వేసవర్ ప్రోగ్రామ్ అన్ టాక్స్: 9 45 రాగం, తానం, పల్లవి: 10 30 ప్రసార సమాప్తి

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం 6.55 జిల్లా సమాచార లేఖ: 7 30 ఆయు విజ్ఞానం: 8 30 ఎమ్. ఎస్. బాలు వసంతగీతి 9 00 ప్రసారసమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలకు: 1-00 చిత్రతరంగిణి: 2 00 ఉన్నత పాఠశాలకు: 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 15 యువవాణి . కథానిక . సినిమా పాటలు: 5 30 సంగీత కళ్యాణ దేశభక్తి గేయం): 5 45 హిందీ పాఠం: 6 30 యువవాణి: 8 00 నాటకం: 8.30 పొన్నా పొగడ: 9 15 స్పాట్ లైట్: 9 30 వేసవర్ ప్రోగ్రామ్ అన్ టాక్స్: 9 45 రాగం తానం, పల్లవి: 10 30 ప్రసార సమాప్తి

శ్రీ ధర్మభిక్షం విజయానికై 250 మంది యువజనుల పూరేగింపు

బండసోమారం గ్రామంలో బహిరంగసభ

తుపనగిరి, మార్చి 5

పట్టణాల యోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ వి. ధర్మభిక్షం విజయానికై యువ కమ్యూనిస్టు కార్యకర్తలు, పాత భూతివరులు 200 మంది దివ్వంతో పూరేగింపు జరిపారు. ప్రక్క గ్రామమైన తండు పల్ల గ్రామం నుండి మరో 50 మంది యువకులు వచ్చి యీ పూరేగింపులో పాల్గొన్న కమ్యూనిస్టుపార్టీ సందర్శాన్ని వాడవాడలా వినబడించారు.

ఈసందర్భంగా శ్రీ కోటయ్యఅధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో తాలూకా యువజన నాయకులు శ్రీ వి. రాంతుంద్రయ్య కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల పోరాట అస్త్రాన్ని వివరిస్తూ, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ధర్మభిక్షం కమ్యూనిస్టుపార్టీ వదిలిన అనేకఉద్యమాలలోనుండుకూ పాల్గొని నాయకత్వం వహించి, జిల్లా